నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
21 ఫిబ్రవరి 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# ఉదయం వైసీపి.... సాయంత్రం టిడిపి

**బాలినేని సమక్షంలో ఇద్దరు వైసీపిలోకి బలవంతపు చేరిక**

**సాయంత్రం దామచర్ల సమక్షంలో అదే వ్యక్తులు టిడీపిలోకి స్వచ్ఛంద చేరిక**

**ఒంగోలు నగరంలో విచిత్ర రాజకీయాలు**





**ఒంగోలు, మేజర్‌న్యూస్ :** ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఒంగోలు నగరంలో విచిత్ర రాజకీయాలు చోటు చేసుకుంటున్నారు. ఇటు అధికార పార్టీ వైసీపి, అటు ప్రతిపక్ష పార్టీ టిడీపి అభ్యర్థులు ఎన్నికల వ్యూహంలో మునిగి తేలుతున్నారు. ఈ క్రమంలో ఇరుపార్టీల నుండి జంపింగ్‌లు మొదలైయ్యాయి. కొందరూ స్వచ్ఛందంగా పార్టీ వీడుతుంటే, మరికొంత మంది మాత్రం అధికార పార్టీ నేతల వత్తిళ్ళకు తలొగ్గి వైసీపి కండువా కప్పుకుంటున్నారు. ఇలాంటి విచిత్రమైన ఘటన ఒంగోలులో చోటు చేసుకుంది.

**ఉదయం బాలినేని సమక్షంలో....**

12వ డివిజన్ మరాఠీ పాలెం నుండి కొంత మంది యువకులను ఉదయం టీ బ్రేక్‌కు అని చెప్పి బాలినేని ఇంటికి తీసుకొచ్చారు. వచ్చిన వారికి పార్టీ మరుతున్న సంగతి తెలియదు. విషయం తెలుసుకున్న యువకులు ఒక్క సారిగా ఖంగుతున్నారు. దీంతో అక్కడి నుండి మెల్లగా జరుకున్నారు.

మిగతా 3లో..

## వైఎస్ఆర్ కల్యాణమస్తు, షాదీ తోఫాతో ఆర్థిక భరోసా

మిగతా 12 లో..






ప్రభుత్వం దిగి రావాల్సిందే...

3 లో



సైకిల్ గుర్తుకు ఓటేయ్యండి: దామచర్ల

12 లో

# జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను విజయవంతంగా నిర్వహించాలి






**నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులకు హెచ్చరిక**

**ఒంగోలు, మేజర్‌న్యూస్ :**

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్ హెచ్చరించారు. ఓ.పి. రిజిస్ట్రేషన్లు తక్కువగా ఉన్న వెలిగండ్ల ఎం.పి.డి.ఓ. మరియు మెడికల్ ఆఫీసర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతను చేపట్టిందన్నారు. స్పెషలిస్ట్ వైద్యులతో గ్రామ స్థాయిలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతోపాటు వ్యాధి తీవ్రతను బట్టి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు

మిగతా 3 లో..

# మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై అత్యాహత్నం అమానుషం

**హాస్పిటల్‌లో మారెడ్డిని పరామర్శించిన దామచర్ల, నూకసాని**

**ఒంగోలు, మేజర్‌న్యూస్ :** ఏపీ తెలుగు రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిపై హత్యాయత్నం నగరంలో కలకలం రేగింది. ఓ విషయంలో జిమ్స్ ఆస్పత్రి యజమాని డా. రామచంద్రారెడ్డి, మర్రెడ్డి మధ్య తలెత్తిన వాగ్వివాదం ప్రాణాల మీదకు తెచ్చింది. డాక్టర్ రామచంద్రారెడ్డి అనుచరులు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో తీవ్ర రక్తస్రావంతో ఒంగోలు సంఘమిత్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దాడిని తెలుగు దేశం పార్టీ తీవ్రంగా ఖండించింది. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టిడిపి నేతలు

మిగతా 3 లో..



## జంపని చెన్నకేశవ స్వామి వారికి తులసి దళార్చన



వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేమూరు మండలంలోని జంపని గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం వార్షిక ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఉదయం సుప్రభాత సేవ అనంతరం స్వామికి విశేషార్చన జరిపి సహస్ర,అష్టోత్తర శతనామాలతో తులసి దళార్చన నిర్వహించారు.స్వామిని విశేషంగా అలంకరిం చారు.తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్టు భజన మండలి సభ్యులు,విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ నిర్వహించారు.భీష్మ ఏకాదశి విశిష్టతను పండిత ఎం శ్రీనివాస మూర్తి భక్తులకు వివరించారు.శ్రీ భూ సహిత శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఉత్సవమూర్తుల తో ఆలయ ఉత్సవం జరిపారు.

## ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ గోడపత్రిక ఆవిష్కరణ



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ఎంత దూరంలో ఉన్న ఓటు హక్కును వినియోగించుకోవాలని పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు కోరారు మంగళవారం ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ ముద్రించిన గోడ పత్రికలను తాసిల్దార్ రవీంద్ర చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా యడ్లపల్లి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అలాంటి దానిని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆదర్శ వేదిక నాయకులు మోహనరావు, సాయి కృష్ణమాచార్యులు పాల్గొన్నారు

## కోళ్లపౌల్ట్రీ ఫారం పరిశీలిస్తున్న బాపట్ల జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి



కొల్లూరు,మేజర్‌న్యూస్: మండల కేంద్రం మైన కొల్లూరు లోని కోళ్ల పౌల్ట్రీ పామ్ ను బాపట్ల జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎం. హనుమంతరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోళ్లల్లో ఎలాంటి వ్యాధులు లేవని ప్రజలు భయపడాల్సిన పనిలేదని గుడ్లు, మాంసం తీసుకోవచ్చని ఆయన వివరించారు. ఆయన వెంట వేమూరు ఏడి జనార్ధన్ రావు, కొల్లూరు పశు వైద్య శాఖ అధికారి బట్టు యశ్వంత్ ఉన్నారు.

## బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా మేకా శ్యాం ప్రసాద్ ప్రయత్నం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం అంబేద్కర్ భవన్ లో మేకా శ్యాంప్రసాద్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షు లు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ వారి నేతృత్వంలో నిర్మించబడుతున్న కొత్త కాంగ్రెస్ అంబేద్కర్ భావజాలాన్ని నింపుకొని రాహుల్ గాంధీ సామాజిక న్యాయం కోసం చేస్తున్న పోరాటంలో భాగంగా, బాపట్ల పార్లమెంట్ నియో జకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతిస్తే పార్టీని విజయ పథంలో నడిపించడానికి కృషి చేస్తానని, పార్టీలో చిన్న పెద్ద అందర్నీ సమన్వయం చేసుకొని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్తానని ఇప్పటి వరకు అన్ని సానుకూల సంకేతాలు ఉన్నాయని, రాహుల్ గాంధీ ఆలోచన విధానంలో 50 సంవత్సరాలలోపు వారి కే 50 శాతం సీట్లు, యువతకు ప్రాధాన్యత, అంబేద్కర్ ఆలోచన విధానాలు, ఈ అంశాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా టికెట్ ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# పేద సామాజిక వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి అభినందనీయం: కలెక్టర్





బాపట్ల, మేజర్‌న్యూస్: నిరుపేదలకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా పథకం కింద వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు త్రైమాసికం నగదు పంపిణీ కార్యక్రమాన్ని తాడేపల్లి లోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వీక్షణ సమావేశం ద్వారా బటన్ నొక్కి ప్రారంభించారు. కలెక్టరే ట్ లోని స్పందన సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చేతుల మీదుగా చెక్కు అందజేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల ఆడపిల్లల వివాహాలకు అయ్యే ఖర్చును సామాజిక బాధ్యతగా ప్రభుత్వమే భరిస్తుందని కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లాలో 284 నూతన వధూ వరులకు రూ.2.40 కోట్లు నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేశామన్నారు. పేద సామాజిక వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పీడీ సిహెచ్ కృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని జె.రాజదిబోరా, డి ఆర్ డి ఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం జి బి సి రోడ్డు పోలేరమ్మ తల్లి గుడిలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షురాలు బండ్రెడ్డి రజిని ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణిదీపారాధన, విష్ణు సహస్ర పారాయణం, లలితా అష్టోత్తరం, హనుమాన్ చాలీసా పాటనం చేసిన అనంతరం ముత్తైదువులకు పండ్లు తాంబాలం అందించి తీర్థ, ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ మహాభారతంలో కీలకమైన వారిలో భీష్మాచార్యులు అత్యంత ముఖ్యులని ధర్మాన్ని పాటించడంలో తనకు తానే సాటిగా ఖ్యాతి పొందారని. తన తండ్రి సంతోషం కొరకు బ్రహ్మచారిగా ఉండేందుకు ప్రతిజ్ఞ చేశారని తాను తనువు చాలించేంత వరకు కౌరవులు పక్షాన ఉంది పాండవులతో యుద్ధం చేయడం అధర్మం అని తెలిసి కూడా ఇచ్చిన వాగ్దానం నెరవేర్చేందుకు అధర్మం పాటించే కౌరవ సేన పక్షాన మహాభారతం యుద్ధంలో పాల్గొన్నాడని. మాఘ శుద్ధ శుక్లపక్ష ఏకాదశి నాడు జయ ఏకాదశి లేదా భీష్మ ఏకాదశిగా మనము ఆచరిస్తున్నామని, అత్యంత శక్తిమంతుడు, అపార మేధావి, రాజనీతి శాస్త్ర నిపుణులు భీష్మ పితామహుడు అని తెలిపారు. ఏకాదశి రోజున అపంసమై ఉండి కృష్ణుని గొప్పతనాన్ని తన సోదరుడైన యుద్ధిష్టురునికి శ్రీ విష్ణు సహస్రనామాల ద్వారా వివరించారని తెలిపారు. ప్రతిరోజు విష్ణు నామ పాటించడం వలన ఆరోగ్యం విద్యాసంపద లభిస్తుందని భీష్మ ఏకాదశి రోజు ఉపవాసం ఉండటం వల్ల మోక్షం లభిస్తుందని తెలియజేశారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులు బుర్లే రత్తయ్య, సింగారావు, మద్దుల వెంకటే శ్వర్లు, అంగల కుదురు నటరాజన్, గృహలక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

## శీనివాసరావుకు ప్రగతి ఫౌండేషన్ ద్వారా నంది అవార్డు



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: పద్య నాటక కళాకారుడు,చావలి గ్రామ సర్పంచ్ విష్ణమొలకల శ్రీనివాసరావు కు ప్రగతి ఫౌండేషన్ ద్వారా బంగారు నంది అవార్డును అందుకున్నారు.ఆదివారం రాత్రి హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రగతి నందిని అవార్డుల బహుమతి ప్రధాన కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటుడు పృథ్వీ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరై అవార్డులను ప్రదానం చేశారు. ఇందులో భాగంగా పద్య నాటక రంగంలో విష్ణుమొలకల శ్రీనివాసరావు కు బంగారు నంది అవార్డును అందజేశారు.గత 20 సంవత్సరాలు గా పద్య నాటకాల్లో రెండు వేల కు పైగా ప్రదర్శనలు చేసిన విష్టమొలకుల శ్రీనివాసరావు సత్య హరిచంద్ర నాటకంలో, హరిచం ద్రుడిగా,విశ్వామిత్రుని గా, బాలనాగమ్మ నాటకంలో బాలవర్ధి గా,బ్రహ్మంగారి నాటకంలో సిద్దయ్యగా మరెన్నో పాత్రలు పోషించి రెండువేల కు పైగా నాటక ప్రదర్శనలు చేశారు.విష్టమొలకల శ్రీని వాసరావు చేసిన ప్రదర్శనలకు గుర్తింపుకు గాను, అవార్డుకు ఎంపికైనట్లు అవా ర్డుల కమిటీ ప్రగతి ఫౌండేషన్ నిర్వాహ కులు తెలియజేశారు.బంగారు నంది అవార్డు అందుకున్న విష్ణుమొలకల శ్రీనివాసరావును, పలువురు కళాకారులు, ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## పట్ల వేదికగా సివిల్ సప్లయిస్ హమాలి వర్కర్స్ యూనియన్ ప్రథమ మహాసభ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయీస్ హమాలీ ముఠా వర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా ప్రథమ మహాసభ బాపట్ల లోని స్టేట్ వేర్ హౌసింగ్ గోడౌన్ (గిడ్డంగుల సంస్థ) ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కామ్రేడ్ ఎస్ వెంకటసుబ్బయ్య అమ్మాలి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కొత్త జిల్లా ఏర్పడి సివిల్ సప్లయీస్ జిల్లా మేనేజర్ వారి కార్యాలయం బాపట్లలో ఏర్పాటుచేసి చాలా కాలం అయినది. జిల్లా వ్యాపితంగా ఉన్న సివిల్ సప్లయీస్ కార్మికుల అవసరాలు, ఆఫీసు పనులు చేసుకొనుటకు బాపట్ల కేంద్రంగా పని చేసుకోవాలి కాబట్టి జిల్లాలోని అన్ని యం.యల్.యస్ పాయింట్లలోని ప్రతి కార్మికుడు ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సంవత్సరములో కూలి రేట్లు అగ్రిమెంటు సాధించుకోవటానికి జిల్లాలో అవసరమైతే పోరాటాలు నిర్వహించడానికి సిద్ధం కావాలని. అలాగే దసరా బోనస్ రానివారు చాలా మంది ఉన్నారు. అది సాధించుకోవాలి. ముఠా కార్మికుల పి.యఫ్. సమస్యలు,అనారోగ్యముతో మానుకొన్న కార్మికుల పి.యఫ్. సెటిల్మెంట్, ఇంకా ఇతర అనేక సమస్యలు ఏఐటియుసి ద్వారా అధికారులకు తెలియజేసి పరిష్కరించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కా? బాసి పైడయ్య, ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి, కా? తాతా ఉమామహేశ్వరరావు, బాపట్ల మేస్త్రీ, కా? చల్లా చిన ఆంజనేయులు, సివిల్ సప్లయీస్ హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కా? రావుల అంజిబాబు, యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, కా? బత్తుల శామ్యూల్, ఏ ఐ టి యు సి బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కా? జెల్డి భాగ్య శ్రీధర్, ఎ.పి. వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి, కా? కర్రా రవిబాబు, రేపల్లె మేస్త్రీ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారిని లక్షాధికారులు చేయడమే మా అజెండా: కటికల శివ భాగ్య రావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పటేల్ నగర్ ఆల్ తెలుగు ప్రజా పార్టీ కార్యాలయం లో పార్టీ అధినేత కటికల శివభాగ్యారావు ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కటికల శివభాగ్యారావు మాట్లాడుతూ రైతులు, చేతి వృత్తుల వారు తయారు చేసిన ప్రొడక్ట్ లను ప్రభుత్వమే కొనుగోలు చేసే లాగ చూస్తామని అన్నారు. వ్యవసాయానికి సంబంధించిన ట్రెయినింగ్ తీసుకునే వారికి పూర్తిగా శిక్షణ ఇవ్వాలని,వారికి పూర్తి నైపుణ్యం కలవారిగా తీర్చి దిద్దుతామని అన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టు వ్యవస్థను క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. ప్రభుత్వమే ఎలక్ట్రిసియన్ ,ఫిట్టర్,వెల్డర్ అలాంటి వారికి శిక్షణ ఇచ్చి వారికి కాంట్రాక్టులు ఇచ్చేలా చూస్తామని అన్నారు. ఎందుకంటే డబ్బు ఉన్న వాళ్లకు కాంట్రాక్ట్ లు వస్తున్నాయని, అలా కాకుండా చిన్న వాళ్లకు కూడా కాంట్రాక్టు లు అందేలా చూస్తామని అన్నారు.డిగ్రీ చదివిన ప్రతి ఒక్కరికి కాంట్రాక్టు చేసుకునేలా అవకాశం కల్పిస్తామని అన్నారు. అంతే కాకుండా ఎవరైనా విదేశాలకు వెళ్లాలని అనుకుంటే వారి కోసం ప్రభుత్వమే పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులు అయ్యేలా చేసి విదేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకునేలా చేస్తామని, విదేశాలలో ఉద్యోగాలు ఇచ్చే సంస్థలు మంచివా కాదా అని పరిశీలించి పంపడం చేస్తామని అన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉండకూడదని, నిరుద్యోగ యువత కోసం పని చేసే విధంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుద్యోగుల కోసం ప్రత్యేక వసతి కల్పించి ,వారు దీనిలో నిష్ణాతులో వాటిలో తర్ఫీదు ఇచ్చి ప్రభుత్వమే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తామని అన్నారు.జాబ్ క్యాలెండర్ అవసరం లేదని, పని చేసే ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి నెలా కొంత మంది ఉద్యోగులు పదవి విరమణ పొందుతున్నారని,ఆ ఉద్యోగాలు ఏమైపోతున్నాయని అన్నారు. బాపట్ల జిల్లాలో మా స్నేహ క్లబ్ ద్వారా ఎన్నో సేవలు గత ఇరవై సంవత్సరాలుగా అందిస్తున్నామని, రానున్న కాలంలో కూడా డిఎస్సీ,సచివాలయ ఉద్యోగా లకు, ఇతర ఉద్యోగాలకు సంబంధించి శిక్షణ ఇవ్వ డం జరుగుతుందని అన్నారు. ఒక్కసారి మా ఆల్ తెలు గు ప్రజా పార్టీకి అవకాశం కల్పిస్తే బిసి ని ముఖ్య మంత్రిని చేస్తామని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగము అనే పదం లేకుండా చేస్తామని అన్నారు.ఈ సమావేశం లో ఆల్ తెలుగు ప్రజా పార్టీ బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా అధ్యక్షులు జంగా నాగేశ్వరరావు, పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కటికల మోషే పాల్గొన్నారు.

# ఈసారి దామచర్లను గెలిపించుకుంటాం..

**దామచర్ల హయాంలో 18వ డివిజన్‌లో రూ.7కోట్లతో అభివృద్ధి పనులు**

**18వ డివిజన్‌లో 'నారీ కోసం - నాగ సత్యలతమ్మ'లో మహిళలు**







ఒంగోలు, మేజర్‌న్యూస్ :
ఈ ఐదేళ్ళల్లో 18వ డివిజన్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు, దామచర్ల జనార్ధన్ హాయంలో డివిజన్‌లో రూ 7 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి, ఈ సారి దామచర్ల జనార్ధన్‌ను తప్పకుండా గెలిపించుకుంటామని 18వ డివిజన్ మహిళలు భరోసా ఇచ్చారు. నారీ కోసం - నాగ సత్యలతమ్మ కార్యక్రమాన్ని మంగళవారం ఒంగోలు నగరంలోని 18వ డివిజన్‌లో స్థానిక మహిళలుతో నిర్వహించారు. స్థానిక సమస్యలపై మహిళలతో మాట్లాడారు. దామాచర్ల జనార్ధన్ అన్న హయాంలో 18వ డివిజన్‌లో షుమారు రూ 7 కోట్ల రూపాయలుతో అభివృద్ధి పనులు చేపట్టడి జరిగిందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం కనీసం మంచి నీటి వసతి ని కూడా చేయలేకపోయింది,అందుకే ఇప్పుడున్న ప్రభత్వంని అతి త్వరలో ఇంటికి పంపుతామని మహిళలు తెలిపారు. రానున్న ఎలక్షన్స్‌లో అందరు కష్టపడి పనిచేసి నారా చంద్రబాబు నాయుడుని, ఒంగోలు నగర ప్రజల అభిరుద్ధి ప్రదాత దామచర్ల జనార్ధన్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, అలానే జనార్ధన్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరాన్ని మరింత అభివృద్ధి బాటలో నిలపాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 18వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై అత్యాహత్నం అమానుషం



(మొదటి పేజీ తరువాయి)
ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

**మర్రెడ్డిపై హత్యాయత్నం దుర్మార్గం**
**- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు**

తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిపై హత్యాయత్నం బాధాకరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరావు అచ్చెన్నాయుడు అన్నారు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైసీపీ పాలనలో శాంతి భద్రతలు అదుపు తప్పాయన్నారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలన్నారు. మర్రెడ్డిపై హత్యాయత్నం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

**మార్రెడ్డిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి - దామచర్ల**

తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిపై మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ డిమాండ్ చేశారు. వైద్యం పొందుతున్న హాస్పటిల్‌కు వెళ్లి మర్రెడ్డిని దామచర్ల పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కత్తులతో దాడి చేసిన వారిని గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**మర్రెడ్డి పై హత్యాయత్నం అత్యంత బాధాకరం**
**- టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ**

తెలుగు రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసులు రెడ్డిపై ఒంగోలులోని జిమ్స్ హాస్పిటల్ వద్ద జరిగిన దాడిని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తీవ్రంగా ఖండించారు. ఒంగోలు ఆస్టర్స్ రమేష్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మర్రెడ్డి శ్రీనివాస్‌ల రెడ్డిని పరామర్శించిన అనంతరం డాక్టర్ నూకసాని బాలాజీ విలేకరులతో మాట్లాడుతూ మర్రెడ్డి పై హత్యాయత్నం అత్యంత బాధాకరమని, ఈ ఘటనతో రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏ విధంగా క్షీణిస్తున్నాయో అర్థం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మర్రెడ్డి పై హత్యాయత్నం చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నూకసాని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

ఈ విషయమే ప్రకాశం జిల్లా ఎస్పీతో డాక్టర్ నూకసాని బాలాజీ, ఫోన్లో సంప్రదించగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలియజేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను విజయవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)
కేసులను రిఫర్ చేసేలా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఎం.పి.డి.ఓ.లు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లా సగటు ఓ.పి. రిజిస్ట్రేషన్ల కంటే తక్కువగా ఉన్న వెలిగండ్ల ఎం.పి.డి.ఓ., మెడికల్ ఆఫీసర్లపై ఈ సందర్భంగా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. షోకాజ్ నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. వాలంటీర్లు, ఏ.ఎన్.ఎం.ల ద్వారా ప్రజలకు ఈ వైద్య శిబిరాల గురించి విస్తృత అవగాహన కల్పించేలా మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. హౌస్ సర్వే 90 శాతం కంటే తక్కువగా ఉన్న వాలంటీర్లను తొలగించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, మెప్మా పి.డి. రవికుమార్, ఇన్చార్జ్ డి.ఎం. హెచ్.ఓ. పద్మజ, జడ్పీ సి.ఈ.ఓ. జాలిరెడ్డి, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ హేమంత్, సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. కొండయ్య, ఇరిగేషన్ ఎస్.ఈ. లక్ష్మా రెడ్డి, సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, పలువురు డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉదయం వైసీపి....సాయంత్రం టిడిపి

(మొదటి పేజీ తరువాయి)
ఇద్దరు మాత్రం బాలినేని సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

**సాయంత్రం దామచర్ల సమక్షంలో....**

ఉదయం బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో వైసీపికి చేరిన ఇద్దరు యువకులు అదే సాయంత్రం మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో టిడిపిలోకి చేరారు. బలవంతంగా తమను బాలినేని వద్దకు తీసుకెళ్లారని, తాము టీడిపిని వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దామచర్ల వారికి పార్టీ కండువా కప్పి టిడిపికిలోకి సాదరంగా ఆహ్వానం పలికారు.







# ప్రభుత్వం దిగి రావాల్సిందే...

**ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి**

**లేదంటే 27న ఛలో అసెంబ్లీకి పిలుపు**

**కలెక్టరేట్ వద్ద మహాధర్నాలో ఉద్యోగ సంఘ నేతలు హెచ్చరిక**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం దిగి రావాల్సిందే, లేదంటే ఈనెల 27వ తేదీన ఛలో అసెంబ్లీకి పిలుపు నిస్తామని ఉద్యోగ సంఘనేతలు జగన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ప్రకాశం జిల్లా జేఏసీ చైర్మన్ కామ్రేడ్ శరత్ బాబు అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఏసీ వైస్ చైర్మన్, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు కామ్రేడ్ బండి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉద్యోగాల ఉద్దేశించి ప్రసంగించారు. సభాధ్యక్షులు కామ్రేడ్ శరత్ బాబు మాట్లాడుతూ ఉద్యోగులకు బకాయిగా డిఎ, సరెండర్ లీవులు, పిఆర్సి అరియర్స్, ఏపీ జిఎల్ఐ, జిపిఎఫ్‌లు, మెడికల్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఈనెల 27వ తారీఖున జరగనున్న ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను కోరారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించిన పక్షంలో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలోని అన్ని తాలూకా యూనిట్ల నాయకులు వారి కార్యవర్గ సభ్యులు, నాయకురాలు, పెన్షనర్ల సంఘం నాయకులు అంకిరెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు చెన్నుపాటి మంజుల, డి.వీరాంజనేయులు, సుబ్బారావు, అలాగే వ్యవసాయ శాఖ నాయకులు వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ నాయకులు సాగర్ రెడ్డి, ఆడిట్ శాఖ నాయకులు ఏడుకొండలు, ఇరిగేషన్ శాఖ కిరణ్, వెల్ఫేర్ శాఖ నుండి మధు, వెటర్నరీ శాఖ నాయకులు రోజ్ కుమార్, లక్ష్మయ్య పట్టణ సంఘ అధ్యక్షులు మంజేష్, షరీఫ్ సునీల్, కిషోర్, తోట శీను కరిముల్లా, సాల్మన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన సుశీల కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం ఎమ్మెల్యే అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక కస్తూరి వారి పేటకు చెందిన తాళ్లపల్లి సుశీల సోమవారం చెరుకుపల్లి అంబేద్కర్ సెంటర్లో బస్సు కిందపడి మృతి చెందిన విషయం తెలిసింది. మృతి చెందిన విషయాన్ని స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ దృష్టికి గ్రామ టిడిపి నాయకులు తీసుకువెళ్లగా ఆయన సొంత నిధుల నుండి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం పంపగా. మంగళవారం టిడిపి నాయకులు ఆమె మట్టి ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించి, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, నాగుల నరేంద్ర, ఎం ఆర్ కే మూర్తి, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, సొంటి సుబ్బయ్య, సొంటి కోటయ్య, బెల్లంకొండ శ్రీను, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అనగాని ఆర్థిక సాయం



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం పిరాట్లంక పంచాయతీ పరిధిలో గల దళితవాడలో ఇటీవల ప్రమాదవశాత్తు చాటగడ్డ రూబేనుకు చెందిన పూరీ ఇల్లు అగ్నికి దగ్ధం అవడంతో ఈ విషయాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 10000 ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించాలని స్థానిక నాయకులకు సూచించగా రేపల్లె మండల తెలుగు యువత అధ్యక్షులు కమతం శివ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు బర్మా వీరరాఘవయ్య, మండలి తారక్ బాబు, బావిరెడ్డి వెంకయ్య పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## డీఎస్పీకి బీజేపీ నేతలు వినతి



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డిఎస్పి కార్యాలయం నందు డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పట్టణంలోని పలు సమస్యలపై వివరిస్తూ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ పట్టణంలోని పలు వీధులలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని, అదేవిధంగా యువత మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని గంజాయి మరియు మత్తు పదార్థాలను అంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికలలో సమస్య ఆత్మక గల గ్రామాలలో పర్యటించి హింసాత్మక సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చూడాలని ఓటరు భయభ్రాంతులకు గురికాకుండా, ధైర్యంతో బూతుకు చేరుకొని ఓటు వేసే విధంగా ఓటర్కు ధైర్యాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పొట్టి సుబ్బారావు, మిరియాల వాసవి ప్రియ, గాయం లక్ష్మీరెడ్డి జే.కొండల రావు, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం



రేపల్లె, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరిచేయడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారని నియోజకవర్గ టిడిపి నాయకులు ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మంగళవారం రేపల్లె మండలం పరిధి లోగల అరవపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెటీ కార్యక్రమం తెలుగుదేశం జనసేన పార్టీలు సంయుక్తంగా నిర్వహించాయి ప్రతి ఇంటికి తిరిగి జనసేన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలను వివరించారు అనంతరం అనగాని మాట్లాడుతూ ఎవరిది అభివృద్ధి పాలనో ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసా న్నారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్‌కు రాజకీయంగా చివరి చాన్స్ అని చెప్పారు. దాని ఫలితమే ఇప్పుడు రాష్ట్రంలో ఏ మూలకెళ్లినా, ఏ ఊరు చూసినా విధ్వంసం తప్ప అభివృద్ధి జాడలేకుండా పోయిందన్నారు. ఇప్పుడు జగన్ పేరు చెబితే రాష్ట్రంలో గుర్తొచ్చేది అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, మోసాలు, దొంగ ఓట్లు, ఫ్యాక్షన్ వేధింపులు, అన్నారు. వందల కోట్లు ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారని ఆరోపించారు. జగన్ నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలే అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, పంతాని మురళీధర్ రావు,కొలసాని రాము,డాక్టర్ పూర్ణానంద, మండల తెలుగు యువత అధ్యక్షులు కమతం శివ, మోర్ల అంజయ్య, తూమాటి శ్యామ్ బాబు, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధన మండల బ్రహ్మ విద్యాశ్రమంలో భీష్మ ఏకాదశి సందర్భంగా మంగళవారం ఆదిత్య హృదయ పారాయణ మరియు విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు. అనంతరం కోట యశోద చేత గీతా కర్పూర యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండి వెంకటరావు, చుండూరు గోపాల కృష్ణ. కోట సంధ్యారాణి,బుర్లె రాజరాజేశ్వరి,కాళంగి సుబ్బమ్మ, ఎండూరి సూర్యప్రభ,దర్శి శశికళ, మాటూరి గృహలక్ష్మి,పాలకుర్తి నిర్మల,బొలిశెట్టి జ్యోతిర్మయి, మరియు సభ్యులు,భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.ఈ సందర్భంలో సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమ అధ్యక్షురాలు బుర్లె అరుణకుమారి మాట్లాడుతూ మాఘమాసం చాలా పవిత్రమైనదని ఈ మాసంలో రథసప్తమి,భీష్మ ఏకాదశి,మహాశివరాత్రి,ఎన్నో విశేషమైన రోజులు కలి ఉందని,విష్ణు సహస్రనామ ఆవిర్భావం భీష్ములవారే చేశారని, తండ్రి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడని,ఎవరు పొందలేని వరాన్ని తండ్రి వల్ల పొందారని ఆ వరమే ఇచ్చామరణం.తాను ఎప్పుడు ఈ శరీరాన్ని విడవాలనుకుంటే అప్పుడే ఈ శరీరం విడిచి పెట్ట వరాన్ని పొందిన మహనీయుడన్నారు.సదా కృష్ణ భగవాను ని స్మరణ చేస్తూ తన జీవితాన్ని ముగించిన మహానుభావుడు భీష్మాచార్యులని కొనియాడారు.

## జగన్ కుర్చీని మడత పెడతానికి రాష్ట్ర ప్రజలు సిద్ధం: ఏడుకొండలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: జగన్ కుర్చీను మడత పెడతానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ తాత ఏడుకొండలు అన్నారు. మంగళవారం మండలంలోని రాజోలు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల టిడిపి నాయకులు, జనసేన నాయకులు కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడుకొండల మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలు చూసి తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి సూపర్ సిక్స్ హామీలు ప్రకటించారు. వాటిలో మొదటి హామీ నిరుద్యోగులకు ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం, ఉద్యోగం వచ్చేంతవరకు నెలకి మూడు వేల నిరుద్యోగ భృతి ఇవ్వటం, రైతులకు ప్రతి సంవత్సరం 20 వేల రూపాయలు రైతు భరోసా ఇవ్వటం, అమ్మకు వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15వేల రూపాయలు ఇవ్వటం, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు మహిళలకు నెలకు 1500 రూపాయలు, బీసీ రక్షణ చట్టం, ప్రతి ఇంటికి మంచినీరు అందించడం, సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు ఇలా అనేకమైన పథకాలతో ఆర్థికంగా వెనకబడిన బడుగు బలహీన వర్గాలు బలోపేతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ ఉంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాది రామకృష్ణ, దూళ్ల సురేష్, పూషడుపు కుమారస్వామి, దివి రాంబాబు, క్లస్టర్ ఇంచార్జిలు ఎం ఆర్ కే మూర్తి, ఉయ్యూరు శివకృష్ణ, కేసన రామకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు స్వామి, తుళ్లూరు శివరామకృష్ణ, గొర్రె రమేష్, చందలూరు గోపి, జన్నాదుల వెంకటేశ్వరరావు, తాతారత్తయ్య, తాతా రాంబాబు, సురేష్, గడ్డిపాటి వెంకట్, తాత సీతయ్య, దేవరకొండ వెంకట్రావు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, నాగుల నరేంద్ర, పి శ్రీనివాస్ రెడ్డి, వీరంకి వెంకట శివ, ఏనుగులు కోటేశ్వరరావు, గాదే సాంబశివరావు, ముత్తయ్య, కాజా నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ: జిల్లా ఫ్లోరోసిస్ కోఆర్డినేటర్ అనిల్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక హిందూ ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ, నివారణ కార్యక్రమాన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా ఫ్లోరోసిస్ విభాగం కోఆర్డినేటర్ అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలు శుద్ధి చేసిన మంచినీరు మాత్రమే తాగాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కలుషితముతో కూడిన నీరు ఉంటా యని వాటిని బాగా శుద్ధి చేసుకోవాలి అన్నారు. ఆర్ఓఆర్ ప్లాంట్ ద్వారా శుద్ధి చేసిన నీళ్లు అయితే వాటిలో ఎక్కువగా పోషక విలువలు ఉంటాయని వాటిని మాత్రమే తాగాల న్నారు. విటమిన్-సి కాల్షియంతో కూడిన పదార్థాలుమాత్రమే తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత అవస రమన్నారు. బయటి పదార్థాలను తినరాదని, 5 నుండి 7 సంవత్సరాల పిల్లలు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలని లేనియెడల ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడి దంతాలు, ఎముకలు బలహీన పడటం, కండరాలు, ఎర్రరక్త కణాలు, క్షీణించడం, విరోచనాలు, చర్మం మీద దద్దుర్లు రావడం, తిమ్మిర్లు రావడం మొదలగు లక్షణాలతో కూడిన వ్యాధులు కలుగుతాయని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ హరీష్‌తో పాటు వారి సిబ్బంది, ఆశ వర్కర్లు, డివి సత్యనారాయణమ్మ, జి.రాధాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చట్టం దృష్టిలో అందరూ సమానమే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా గిద్దలూరు వారు గిద్దలూరు లోని విశ్వభారతి స్కూల్ నందు ప్యానల్ న్యాయవాదులచే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ప్యానల్ న్యాయవాదులు ఎం.పిచ్చయ్య యాదవ్, యస్.కె.ఫాజిల్ మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరు సమానమేనని, ధనిక, పేద అనే తేడా లేదని తెలిపారు. అదే విధంగా న్యాయవాదిని నియమించుకొనే ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని నియమించి న్యాయస హాయం చేస్తామని తెలిపారు. విద్యార్థు లకు అరెస్టు, ప్రాథమిక హక్కులు, విధులు మరియు వివిధ చట్టాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో న్యాయవాది కె.జనార్ధన్, స్కూల్ ఇం చార్జ్ బి.ఆర్. అంబేద్కర్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు పాల్గొన్నారు.

## మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిపై కత్తి దాడి అమానుషం

- ఒంగోలు జిమ్స్ ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- తెలుగు రైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై దుండగులు కత్తితో దాడి చేయడం అమానుషం అని తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు అన్నారు. ఒంగోలు జిమ్స్ ఆసుపత్రి డాక్టర్ రామచంద్రారెడ్డి మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిల మధ్య వాగ్వాదం జరిగిందన్నారు. ఈ తరుణంలో ఆసుపత్రి యాజమాన్యం కత్తులతో తీవ్రంగా గాయపరిచారు అన్నారు. తీవ్రంగా గాయాలై సంఘమిత్ర వైద్యశాలలో చికిత్స పొందుతున్నారని దాడి చేసిన వైద్యశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకొని శిక్షించాలని ఆయన కోరారు. త్వరగా కోవాలని ఆకాంక్షించారు.

## తెలుగు అకాడమీ పోటీ పరీక్షల పుస్తకాల బహుకరణ



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక మార్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయమునకు ఏపీపీఎస్సీ పోటీ పరీక్షలకు ఉపయోగపడు తెలుగు అకాడమీ వారిచే ముద్రించబడిన పుస్తకములు జనరల్ స్టడీస్ భారత ఆర్థిక వ్యవస్థ, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ, పుస్తకాలను కదం శ్రీనివాసరావు టీచర్, ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డికి పాఠశాల గ్రంథాలయ ఇన్చార్జి భాస్కర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కదం శ్రీనివాసరావు మా అన్న ప్రొఫెసర్ కదం నాగేశ్వరరావు మాజీ రెక్టార్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం వారిచే రచించబడింది. ఈ పుస్తకాలు పోటీ పరీక్షలకు తయారయ్యే విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తాయని చక్కగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో జే.ఎల్.రమేష్, శివ ప్రసాద్, డేనియల్ ప్రభాకర్, రజనీ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పుస్తకాలను బహుకరించిన కదం శ్రీనివాసరావుకు గ్రంథాల ఇన్చార్జి భాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగన్వాడి సూపర్వైజర్లకు, టీచర్లకు న్యాయ అవగాహన సదస్సు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ, బాపట్ల వారి ఆధ్వర్యంలో వరల్డ్ డే ఆఫ్ సోషల్ జస్టిస్ దినోత్సవం ను పురస్కరించుకుని బాపట్ల ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ నందు బాపట్ల పరిధిలో ఉన్న అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లకు న్యాయ అవగాహన సదస్సును నిర్వహించటం జరిగింది.ఈ న్యాయ అవగాహన సదస్సుకు మిస్ జి.వాణి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, బాపట్ల వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జి. వాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమానమైన ఆర్థిక, రాజకీయ మరియు సామాజిక హక్కులను కలిగి ఉండవచ్చు మరియు అవకాశాలను పొందవచ్చు, అధికారిక ఉపాధి ద్వారా సామాజిక న్యాయాన్ని సాధించవచ్చునని తెలిపినారు. ఈ న్యాయ అవగాహన సదస్సుకు న్యాయవాదులు ఓట్ల రామారావు, చొప్పకట్ల. రామాంజనేయులు, చేబ్రోలు. శైలజ, సిడిపిఓ, ఏ సి డి పి ఓ లక్ష్మీపార్వతి, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

## మాత శిశు వైద్యశాలలో బ్రెడ్లు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ వాసి కందుకూరి రమేష్ ఆచార్యా వారి సతీమణి సౌదర్య పుణ్య దంపతుల పెళ్లి రోజు సందర్భంగా శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలు మాతా శిశు వైద్య శాలలో మాతృ మూర్తులకు డాక్టర్ లియో చేతుల మీదుగా బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ పోతులూరి శివ బ్రహ్మాచార్యులు, పాలెపు వెంకటేశ్వర్లు, ఒంగోలు అవినాష్ కుమార్, నల్లపాటి కుమార స్వామి, కందుకూరి విజయ్ వంకేశ్వరం, గోవింద్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ గౌరవ కార్యవర్గ సభ్యుల తరఫున పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సహకరించిన వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# పరిచయ సభ విజయవంతం చేయాలి: వైసీపీ ఇంచార్జి దద్దాల



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి వైసీపి ఇంచార్జిగా బీసి సామజిక వర్గం నుండి తనను వైసీపి అధిష్ఠానం ప్రకటించిందని కనిగిరి కోటపై వైసీపి జెండా ఎగిరేలా అందరూ సమిష్టిగా పనిచేయాలని వైసీపి ఇంచార్జి దద్దాల నారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని వైసీపి శ్రేణులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ పవిత్ర ఫంక్షన్ హాలులో బుధవారం తన పరిచయ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి బాలి నేని శ్రీనివాసులురెడ్డి, రీజనల్ కోఆర్డి నేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జడ్పి చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మె ల్యేలు బుర్రా మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డిలు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వైసీపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, మహిళా కార్యదర్శి తమ్మనేని సుజాత మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు విబేధాలు విడనాడి వైసీపి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. సామాన్య కార్యకర్తలకు సైతం రాజకీయంగా అవకాశం కల్పిస్తున్న జగనన్నకు అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణంలోని ప్రతి కుటుంబాన్ని సభా కార్యక్రమానికి ఆహ్వానించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు, పట్టణ యూత్ అధ్యక్షులు రసూల్, ఆర్యవైశ్య మహిళ నాయకురాలు కనుమర్లపూడి లక్ష్మీ మోహన్, మాజీ సింగల్ విండో చైర్మన్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు పిచ్చిరెడ్డి, పిల్లి లక్ష్మీనా రాయణ రెడ్డి, బీసీ నాయకులు చెంచు లు, మహిళా నాయకులు భారతి, నాగుర్ బి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమాజంలో వాలంటీర్ల పాత్ర కీలకం





రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ల వందనం కార్యక్రమంలో పాల్గొని వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి చూపించడంతోపాటు వారిలో సేవా గుణాన్ని ఎంతగానో పెంపొందింప చేసిందని దీనికి కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు ప్రతి 50 గృహాలకు ఒక వాలంటీర్ ను ఏర్పాటు చేసి వారి ద్వారా ప్రభుత్వ పథకాలను నేరుగా అర్హత ఉన్న లబ్ధిదారులకు అందిస్తూ సమాజంలో పేద ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రాణాలను పణంగా పెట్టి ప్రతి గృహాన్ని సందర్శించిన ఘనత వాలంటీర్ కు మాత్రమే దక్కిందని ప్రతి ఒక్కరూ వాలంటీర్లను ఎంతగానో అభినందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ, వైస్ చైర్మన్లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్,తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, వైయస్సార్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, గాదె వెంకయ్య బాబు,మండల పరిషత్ అధ్యక్షులు పెనుమాల సుశీల మెడికొండ సుధాకర చంద్ర హాసన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరెడ్డి, కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ బసవపున్నయ్య, సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే గేటు మూసివేత



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరు రైల్వే స్టేషన్ కు సమీపంలోనున్న రైల్వే గేటును తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు రైల్వే సెక్షన్ ఇంజనీరు చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన తెలిపిన వివరాల ప్రకారం 263 నెంబర్ గేటు మరమ్మత్తుల నిమిత్తం మంగళవారం రాత్రి గం 7ల నుంచి 21వ తేదీ రాత్రి వరకు గేటు మూసి వేస్తున్నట్లు తెలిపారు.తెనాలి నుండి రేపల్లె వెళ్లే వాహనాల రాకపోకలునిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ అసౌకర్యాన్ని ప్రజలు, ప్రయాణికులు, వాహన శోధ కులు గమనించి, సహకరించాలని ఆయన కోరారు.

# అగ్రకులస్తుల దాడిలో గాయపడిన మహిళలకు అండగా అంబేద్కర్ ఇండియా మిషన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అగ్రకులస్తుల దాడిలో గాయపడిన మహిళలకు అంబేద్కర్ ఇండియా మిషన్ అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షులు కరవాది అనిల్ తెలిపారు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వివరాల్లోకి వెళితే సోమవారం మధ్యాహ్నం త్రోగుంటకు చెందిన ముగ్గురు దళిత మహిళలు దేవి, మాసం కనకమ్మ, బత్తిన సుమలతలు బ్రతుకు తెరువు కోసం ఎండాకు ఏరు కోవటానికి వెళ్లారు. అలా వెళ్లిన మహిళలపై మద్దిపాడు మండలం వెంకటరాజుపాలెం వాసి అయిన ఒక అగ్రకులస్తుడు కనికరం కూడా లేకుండా గ్యాస్ పైప్‌తో దాడి చేసి, నానా దుర్భాష లాడటమే కాకుండా, అత్యాచార ప్రయత్నం చేశాడు. వెంటనే అతని బారి నుండి తప్పించుకొని 108 అంబులెన్స్ సహాయంతో ఒంగోలు రిమ్స్‌కి చేరుకోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా అధ్యక్షులు కరవాది అనిల్ జిల్లా కమిటీ సభ్యులు కూకట్లపల్లి ప్రసన్నకుమార్, ఈసా ప్రశాంత్, బిట్రగుంట సుబ్బరాజులు పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసి అత్యాచారం చేయబోయిన అగ్రకులస్తుడిని వెంటనే అరెస్టు చేయాలని అదేవిధంగా అతని మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద



కేసు నమోదు చేసి బాధి తులకు న్యాయం చేయాలని పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు.

# రాక్ వెల్ పబ్లిక్ స్కూల్‌కు అరుదైన గౌరవం

- సిబిఎస్ఇ అఫ్లియేషన్ గుర్తింపు
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, తల్లితండ్రులు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: నాణ్యత విద్యా ప్రమాణాలను పెంపొందించడంతోపాటు మరోవైపు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తూ అందరి ప్రశంసలు పొందుతున్న రాక్ వెల్ పబ్లిక్ స్కూల్ కు అరుదైన గౌరవం లభించింది.రాక్ వెల్ పబ్లిక్ స్కూల్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఈ) అఫ్లియేషన్ గుర్తింపును మంజూరు చేస్తూ సోమవారం న్యూఢిల్లీలోని సిబిఎస్ఈ కార్యాలయం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. పశ్చిమ ప్రకాశంలో అత్యుత్తమ ప్రమాణాలతో, విద్యార్థులకు కావలసిన అన్ని రకాల ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను అందిస్తూ ఈ ప్రాంత విద్యార్థులను ఆకట్టుకున్న విద్యా సంస్థ రాక్ వెల్ పబ్లిక్ స్కూల్ అని చెప్పడంలో సందేహం లేదు.బై పాస్ రహదారికి దగ్గరలో సువిశాలమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో వున్న రాక్ వెల్ పబ్లిక్ స్కూల్ చుపరనులను బాగా ఆకట్టుకుంటుంది.విద్యా రంగంలో రాక్‌వెల్ పబ్లిక్




స్కూల్ అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఇప్పటికే జాతీయ స్థాయిలో పలు సంస్థల నుండి ప్రశంసలు, ఉత్తమ అవార్డులు అందుకోవడం విశేషం. తాము విద్యను అభ్యసిస్తున్న స్కూల్‌కు సిబిఎస్ఈ అఫ్లియేషన్ గుర్తింపు రావడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రాక్ వెల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ వెన్నా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రాంత కేంద్రమైన మార్కాపురంలో అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ విద్యా ప్రమాణాలను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో పబ్లిక్ స్కూలును స్థాపించామని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో అత్యుత్తమ విద్యా ప్రమాణాలను అందిస్తూ, మరోవైపు మంచి క్రమ శిక్షణ, అంకిత భావంతో పాటు నైతిక విలువలతో పయనిస్తున్న క్రమంలో రాక్‌వెల్ పబ్లిక్ స్కూల్ కు సిబిఎస్ఈ అఫ్లియేషన్ గుర్తిస్తూ ఉత్తర్వులు రావడం తమకు, స్కూల్ సిబ్బందికి ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అఫ్లియేషన్ గుర్తింపు మంజూరు కావడంతో మాకు గతంలో కన్న మరింత బాధ్యత పెరిగిందని భావిస్తున్నామని రాక్ వెల్ పబ్లిక్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వెన్నా నాగర్జున రెడ్డి అన్నారు.

## 4వ విడత వైయస్సార్ ఆసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం, మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక ఎస్సీ బీసీ కాలనీలో నాలుగో విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నన్ను వచ్చే ఎన్నికలలో మార్కాపురం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఆదేశించటం




జరిగిందని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేను మార్కాపురం నియోజకవర్గం నుండి పోటీ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు 95% హామీలు నెరవేర్చడం జరిగిందన్నారు. అలాగే వైయస్సార్ ఆసరా నాలుగో విడత విడుదల చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి పార్టీలకు, కులాల, మతాలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించటం భారతదేశ చరిత్రలో ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. కావున వచ్చే ఎన్నికలలో సంక్షేమ పథకాలు పేదలందరికీ అందాలంటే మరల ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా రాంబాబును ఐకెపి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎం షంషీర్ అలీబేగ్, ఎంపీడీవో, ఎంపీటీసీలు, సర్పంచులు, ఐకెపి సిబ్బంది డ్వాక్రా మహిళలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ దేవరాయలును కలిసిన గరికపాటి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి జనసేన నేత గరికపాటి వెంకట్ నరసరావుపేట ఎంపీ, విజ్ఞాన్ విద్యా సంస్థలు అధినేత లావు శ్రీకృష్ణదేవరాయలు మర్యాదపూర్వకంగా కలిశారు. కృష్ణదేవరాయల గరికపాటి వెంకట్ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. రానున్న ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం కూటమితో ప్రజల్లో ఉన్న ఆదరణను వారిద్దరూ చర్చించారు. వెనుకబడిన ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో ఫ్లోరిడ్ నివారణ, శాశ్వత తాగునీటి పథకాలు ఏర్పాటు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై రానున్న పార్లమెంట్ లో మీరు సహకరించి మా దర్శి అభివృద్ధికి తోడ్పడాలని వెంకట్ ఎంపీ గారిని కోరారు. శాశ్వత పథకాల వైపు ఆలోచనలు చేసి యువత ఉద్యోగ,



ఉపాధి అవకాశాల కోసం ఒక ఎన్నారైగా కట్టుబడి పని చేయాలని ఎంపీ కోరారు. దీనిపై స్పందించిన వెంకట్ తాను వెనుకబడిన దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు నడుస్తానని స్పష్టం చేశారు. వెంకట్‌తో పాటు జనసేన, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## డీఎస్పీని అభినందించిన అరుణ్ దీప్, పలు సంఘ నాయకులు

మార్కాపురం, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన బదిలీలలో భాగంగా బదిలీ పై వచ్చి ఇటీవలే మార్కాపురం డిఎస్పీగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎం.బాల సుందర రావును అంబేద్కర్ పరినిర్వాణ్ భూమి సమ్మాన్ కార్యక్రమ్ కమిటి రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ దీప్ మార్కాపురం సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలో మంగళవారం కలిసి బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. డిఎస్పీని కలిసిన వారిలో టీచర్ యూనియన్ నాయకులు మోజెస్, దళిత సంఘాల నాయకులు శాంత కుమార్, కె.రామకృష్ణ, ఇతర సంఘం నాయకులు ఉన్నారు.



# సూపర్ 6 పథకాలపై ప్రజల్లో ఆసక్తి పెరిగింది





కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సూపర్ 6 పథకాలపై ప్రజల్లో తీవ్రమైన ఆసక్తి పెరిగిందని చంద్రబాబు ప్రకటించిన పథకాలు బాగున్నాయంటూ ప్రజల ప్రశంసలు కురిపిస్తున్నారని ముఖ్యంగా మహిళలు, యువతలో తెలుగుదేశం పార్టీ పట్ల సానుకూల వైఖరి ఏర్పడిందని తెలుగుదేశం పార్టీ కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరావు అన్నారు. పట్టణంలోని 27వ వార్డులోని పడమటి రజకపాలెంలో బాబుషూరిటి- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు ఇంటింటికి ప్రచారం నిర్వహించి టిడిపి అధికారంలోకి వస్తే జరిగే మేలును వివరించారు. టిడిపి అమలు చేసే సూపర్ 6 పథకాలలో ఆడబిడ్డ నిధి పథకం కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు..తల్లికి వందనం పథకం క్రింద, ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారు అన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం,యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు,బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలవడం, పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. కందుకూరులో మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి. ఒక్కసారి అవకాశం ఇవ్వండి. వలసలు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో, యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత నాది. అన్ని వర్గాలను సమానంగా కలుపుకొనిపోతూ, నియోజకవర్గాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయడమే నా తన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు పాకల మాల్యాద్రి, కొచ్చర్ల వెంకటేశ్వర్లు కొచ్చర్ల వీరరాఘవులు, తలమంచి రాజేష్, కొత్తకోట మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఆపన్న హస్తం ఆరోగ్యశ్రీ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు ఆపన్న హస్తం ఆరోగ్యశ్రీ అని మాజీ ఎమెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని పసుపు గళ్ళు గ్రామానికి చెందిన నాగేంద్ర సియం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. లక్ష ఇరవై వేలు రూపాయలు చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రత వేడుకలు

### - ప్రత్యేక పూజల్లో శిద్ధా లక్ష్మిపద్మావతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: మాఘమాసం శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో మంగళవారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వ్రత పూజల కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు శిద్ధా లక్ష్మీ పద్మావతి, భక్తులు పాల్గొన్నారు. కొండవేటి ఏడుకొండలు, సుస్మిత ఆధ్వర్యంలో అన్నప్రసాద వినియోగము నిర్వహించారు.



# దూదేకులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని లాయర్ పేట నందు గల మస్తాన్ హెరీటల్ నందు ప్రకాశం జిల్లా దూదేకుల నూర్ బాషాల నాయకులతో జిల్లా అధ్యక్షులు షేక్ మీరా వలి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంకు నాగుల్ మీరా, మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ దూదేకుల నూర్‌బాషా సంక్షేమ సంఘం ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్, రిటైర్డ్ సూపరింటెండెంట్, జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎస్సై ఖాసీం, గౌరవాధ్యక్షులు షేక్ మీరా మొహిద్దీన్, మాజీ జిల్లా అధక్షులు వలి (రియల్ ఎస్టేట్ వ్యాపారము) ట్రెజరర్ మురళి బాబు, జిల్లా సంఘ నాయకుల పాల్గొన్నారు. నాగుల్ మీరా మాట్లాడుతూ 20 లక్షలపై చిలుకు ఉన్న దూదేకులకు చట్ట సభలలో స్థానం కలిపించాలని అందుకు అందరము



పార్టీ రహితముగా కృషిచేయాలని తెలిపారు. నేను కూడా నా వంతు కృషి చేయనని తెలిపినారు. అలాగే ఈ రోజు నుర్బాషాలు ఆర్థికంగా సత్తా కలిగి ఎన్నికలలో పోటీచేయడానికి సిద్ధంగా ఉన్నారని, అన్ని రాజకీయ పార్టీలు అర్హత కలిగిన వారికి ఎమ్మెల్యే సీట్స్ ఇవ్వాలని కోరారు. అందుకోసం మనమంతా ఏకమై ఏకతాటిపై కృషిచేయాలని తెలిపారు. ఈ విషయాన్నీ అన్ని రాజకీయ ఆర్టీలు గుర్తించి మా నూర్‌బాషాలకు న్యాయముగా రావలసిన కోటా ప్రకారం సీట్లు ఇవ్వాలని కోరారు. జిల్లా అధ్యక్షులు మీరా వలి మాట్లాడుతూ మార్చి నెలలో జరుగు కార్యక్రమంకు నాగుల్ మీరాని ఆహ్వానించారు. అలాగే అన్ని మండల కమిటీలు ఈ నెలలోగా పూర్తి చేస్తామని తెలిపి అందరికి ధన్యవాదాలు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అధికారులు

పొదిలి,మేజర్‌న్యూస్ :మండలంలోని పలు గ్రామాల పోలింగ్ కేంద్రాలను అధికారులు మంగళవారం పరిశీలించారు. ఏలూరు, సల్లూరు, ఉప్పలపాడు, పొదిలి టౌన్, పోతవరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ మహ్మద్ జియా, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మల్లిఖార్జునరావు, కమిషనర్ చంద్రశేఖరరెడ్డి, ఎస్సై కోటయ్య, విఆర్‌ఓ కిలారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





# బాపట్లకు పతకాల పంట

- నాలుగు క్రీడల్లో ప్రథమ స్థానం
- రాష్ట్రస్థాయిలో ఐదు బంగారు పతకాలు
- క్రీడాకారులను అభినందించిన కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో బాపట్ల జిల్లా కీర్తి రాష్ట్రంలో చిరస్థాయిగా నిలిచిపోయిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాకారుల సన్మాన కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశంలో జరిగింది. ఆడదాం ఆంధ్ర క్రీడల్లో రాష్ట్రస్థాయిలో విజేతలైన క్రీడాకారులకు ఛాంపియన్ షిప్ కప్ లు, బంగారు పతకాలను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా అందజేశారు. కోకో క్రీడలో జెపంగులూరు బాలుర జట్టు రాష్ట్రస్థాయి ప్రథమ స్థానంలో నిలిచి ఛాంపియన్ షిప్ కప్పును కైవసం చేసుకోగా, కబడ్డీ క్రీడలో చిన్నగంజాం బాలుర జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. వాలీబాల్ క్రీడలో బాపట్ల మండలం బేతపూడి బాలుర జట్టు ప్రథమ స్థానంలో నిలువగా, అదే క్రీడలో నిజాంపట్నం బాలికల జట్టు ప్రథమ స్థానం సొంతం చేసుకుంది. షటిల్ బ్యాడ్మింటన్ పోటీలో చీరాల బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచి ఛాంపియన్ షిప్ కప్పు, బంగారు పథకాలను పొందారు. కష్టపడి చదవండి, ఇష్టంగా క్రీడల్లోనూ రాణిస్తే మీకు బంగారు భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఆసక్తి, నైపుణ్యం, అకుంఠిత దీక్షతోనే క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోగలమన్నారు. ఒకవైపు చదువుకుంటూ మరోవైపు క్రీడల్లో రాణించడం మీలోని నైపుణ్యాలకు తార్కాణం అన్నారు. రెండు నెలల పాటు రాష్ట్రస్థాయిలో జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రీడలకు 10 బంగారు పతకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించగా 5 పతకాలు బాపట్ల జిల్లాకు వచ్చాయన్నారు. బంగారు కప్ లు, పతకాలు బాపట్ల జిల్లాకు అధికంగా రావడంతో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. మీలోని నైపుణ్యాలకు మరింత మెరుగులు దిద్దుకోవాలన్నారు. క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బాపట్ల జిల్లా కీర్తిని మరింత ఇనుమడింప చేయాలన్నారు. క్రీడలతో శరీరదారుఢ్యం వృద్ధి, మానసిక ఉల్లాసం మెరుగుపడుతుందన్నారు. క్రీడల్లో పతకాలు సాధించిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ రిజర్వేషన్లు ఉన్నాయని ఆయన వివరించారు. పోటి ప్రపంచంలో మీ భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకోవాలని వారిలో స్ఫూర్తి నింపారు. బంగారు పతకాలు సాధించేలా కృషి చేసిన క్రీడాకారులు, డిఎస్ డి ఓ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.క్రమశిక్షణ, పట్టుదల అవిశ్రాంత కృషితోనే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలమని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. బాపట్ల జిల్లాకు పతకాల పంట తెచ్చి పెట్టిన క్రీడాకారులు ము న్ముందు ఇదే పూర్తితో ఉన్నత స్థాయికి ఎదగాల న్నారు. మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకో వాల న్నారు. రాష్ట్రస్థాయిలో ఐదు బంగారు కప్పులు పథకాలు బం గారు పతకాలు సాధించేలా విశేషంగా కృషి చేసిన జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి పాల్ ను ప్రత్యేక ంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాది. కార సంస్థ అధికారి కె.పాల్ కుమార్, కోచ్ లు శైల జ, వెంకయ్య, పౌలు, ఏపీ కోకో అసోసియేషన్ రాష్ట్ర కార్య దర్శి సీతారామరెడ్డి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతను మోసం చేసిన జగన్

- 22న రాష్ట్ర సచివాలయ ముట్టడికి కార్యకర్తలు తరలిరావాలి
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నిరుద్యోగ యువతను జగన్ నమ్మించి మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 22వ తేదీన రాష్ట్ర సచివాలయ ముట్టడిని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈదా మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు, యువతకు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీని, 25 వేల పోస్టులతో నోటిఫికేషన్ జారీ చేస్తానన్నారు. కానీ ఈరోజు కేవలం 6,100 పోస్టులుకి నోటిఫికేషన్ చేయడం వెనక ఎవరిని మోసం చేయడానికి 'సిద్ధం' జగన్మోహన్ రెడ్డి చెప్పాలని, 2019లో 25 వేల పోస్టులు ఖాళీలు ఉంటే ఐదు సంవత్సరాల తర్వాత దాదాపు 40 వేల ఖాళీలు భర్తీ చేయాల్సిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కేవలం 6100 పోస్టులు భర్తీ చేయడం నిరుద్యోగ యువతని మోసం చేశారన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు అందరు కూడా ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వుద్దండి మల్లికార్జునరావు, జిల్లా ఐఎన్‌టియుసీ చైర్మన్ ఉంగరాలు శ్రీనివాసులు, పిసిసి సభ్యులు ఎస్కే రసూల్, సుబ్బారావు, ఒంగోలు రూరల్ మండలం అధ్యక్షులు బుజ్జి, జిల్లా నాయకులు మనం ప్రసన్నరాజు, నాగేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్నికల ప్రధాన కమిషనర్‌ను కలిసిన బిల్లా చెన్నయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ ముఖేష్ కుమార్ మీనాను మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య కలిశారు. వెలగపూడిలోని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

## రాస్తాడు సభలో ఫోటోగ్రాఫర్‌పై దాడి అమానుషం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మీడియా కెమెరామెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టు సంఘాల సమన్వయంతో రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్ర జ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై వైసీపీ కార్యకర్తలు దారుణంగా దాడి చేయటానికి ఖండిస్తూ ఒంగోలు జిల్లా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వీడియో గ్రాఫర్లు జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ రాప్తాడు సభలో శాంతి యుతంగా తన విధి నిర్వహణలో భాగంగాన్యూస్ కవర్ చేస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పైవైసిపి కార్యకర్తలు విచక్షణారేహితంగా దాడి చేసి ప్రాణాపాయ స్థితికి వచ్చేటట్లు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ ఘటనలో పాల్పడ్డ దుండగులను అరెస్టు చేసిమీడియాపై దాడులను పునరావృతం కాకుండా చూడాలని నాయకులు అన్నారు. తన వృత్తిలో భాగంగా నిర్వహణలో భాగంగాన్యూస్ కవర్ చేస్తున్న ఆంధ్రజ్యోతి



ఫోటోగ్రాఫర్ పై దాడిని ఖండిస్తున్నామన్నారు. జర్నలిస్టుల జరిగే దాడులను ప్రత్యేక చట్టం తీసుకురావాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరావు, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ నాయకులు వార్త నాగేశ్వరరావు ప్రతాపరెడ్డి రాజశేఖర్ ఏపీడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి దాసరి కనకయ్య జెడిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాసరావు,ఏపీ డబ్ల్యూజేఎఫ్ ఏపీజేయు రాష్ట్ర ఫౌండర్ అధ్యక్షులు మేకపాటి మల్యాద్రి జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు శేషు మీడియా కెమెరా మన అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు విఠశేఖర భాష కెమెరామెన్ కెమెరామెన్లు సురేంద్ర బాబు రాజు ఫోటోగ్రాఫర్ అశోక్, తేజ హుమాయున్ కాలేశావళి ఈటీవీ శీను టీవీ9 రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల ద్వారా అర్హులందరికీ పథకాలు: అన్నా రాంబాబు




మార్కాపురం, మేజర్‌న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేసిన ఘనత వాలంటీర్లదే అని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు అన్నారు. మంగళవారం మార్కాపురంలోని ఎస్సీ, బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వాలంటీర్‌లకు సన్మానం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్టం మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మెహన్ రెడ్డి అయితేనే సాధ్యమవుతుందన్నారు. వాలంటీర్‌లు తమ తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అందించిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి జగనన్న కు అండగా నిలవాలని ప్రతి ఒక్కరిని కోరాలని సూచించారు. వాలంటీర్‌లు వారి పరిధిలోని కుటుంబాల సమస్యలు ఎల్లప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. అనంతరం మార్కాపురం మండల పరిధిలోని వాలంటీర్‌లకు సేవావజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులకు ఎంపికైన వాలంటీర్‌లను ఎమ్మెల్యే అన్నా శాలువాతో, బ్యాడ్జ్, ప్రశంసాపత్రాలతో ఎమ్మెల్యే అన్నా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు, సర్పంచులు ప్రజాప్రతినిధులు, వైసీపీ ముఖ్య నేతలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారధులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన చింతలచెరువు



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా రాజకీయాలు కనిగిరి నియోజకవర్గ రాజకీయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కనిగిరి నూతన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మంచి అవకాశాలు కల్పిస్తామని రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి భరోసా కల్పించారు. పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నాయకులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సీఎం కోరారు. ఈ సందర్భంగా రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్ప గుచం అందజేశారు.

## ఆరోగ్యానికి జగనన్న పెద్ద పీట



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలు ఆరోగ్యానికి జగనన్న పెద్ద పీట వేశారని, గతంలో 5లక్షలు వరకు ఆరోగ్య శ్రీ వర్తించేదని నేడు వైకాపా ప్రభుత్వం 25లక్షలు వరకు పెంచిందని మాజీ ఎమెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. దర్శి ప్రభుత్వ హాస్పిటల్‌లో వైద్యులతో జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివ ప్రసాద్ రెడ్డి చర్చించారు. హాస్పిటల్ సౌకర్యాలు గురుంచి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్‌లోని వైద్యులను మర్యాద పూర్వక ము గా కలిశారు. మీనాక్షి హాస్పిటల్ లో నాగ మూర్తి తల్లిని పరామర్శించారు. మండలంలోని తానం చింతల గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త శ్రీనివాస్ భార్య సుశీల మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## చట్టాలపై అవగాహన కల్గి ఉండాలి



దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని న్యాయవాది ఎన్.సుబ్బారెడ్డి కోరారు. గౌతమి పాఠశాలలో మంగళవారం లీగల్ లీటరసి క్యాంపును ఎర్పాటు చేశారు. ఈ సందర్బంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కు మహిళకు ఆస్థి హక్కు, ప్రాంశరీ నోటులు, ర్యాగింగ్, కొన్ని చట్టాలు గురుంచి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులుకు వివరించిన చట్టాలు గురుంచి తమ తల్లిదండ్రులకు తెలియచే యాలనీ, అందువల్ల వారికి కూడా అవగాహనా కల్గుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో గొడవలొద్దు - సిఐ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో చిన్న చిన్న విషయాలకు గొడవలు పడొద్దని దర్శి సిఐ సమివుల్లా ప్రజలను కోరారు. మండలంలోని వేముల, కెల్లంపల్లి, చింతలపూడి, ఈదర, తూర్పు కంభం పాడు, శంకరాపురం గ్రామాలలో గల పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. గొడవలు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సిఐ కోరారు. ఇప్పటికే సమస్యత్మక, తీవ్ర సమస్యత్మక గ్రామాలను గుర్తించినట్లు సిఐ తెలిపారు. అయన వెంట ఎస్ఐ వెంకట కృష్ణయ్య పాల్గొ న్నారు.

## యస్ఐను కలిసిన బత్తుల



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల స్థానిక పోలీసుస్టేషన్ యస్ఐగా భాద్యతలు చేపట్టిన జి.ప్రేమ్ కుమార్‌ను మండలంలోని రేగులచెలక గ్రామసర్పంచ్, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల కృష్ణకుమారి రమణయ్య (వెంకీ)మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యస్ఐకు పుష్పగుచ్చం అందజేసి అనంతరం శాలువాతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా యస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించి గ్రామాల్లో వివాదాలకు ఘర్షణలకు తావులే కుండా చూడాలని మీగ్రామాల్లో ప్రజలకు వివరించి శాంతి భద్రతలకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్ఐ ప్రేమ్ కుమార్‌ను కలిసినవారిలో బత్తుల రమణయ్య(వెంకీ), కుక్కా తిరపతయ్య, సంగిశెట్టి శ్రీనివాస్, పలువురు నాయకులు ఉన్నారు.

# దళిత -గిరిజనులకు అవకాశాలు కల్పించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: వనరులలో వాటా నిర్ణయాధికారంలో భాగస్వామ్యం దళిత గిరిజనులకు అవకాశాలు కల్పించాలని దళిత-ఆదివాసి ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ అల్లడి దేవకుమార్ అన్నారు. మంగళవారం ఒంగోలులోని, ఒంగోలు ప్రెస్ క్లబ్ నందు ప్రకాశం జిల్లా దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంకు బడ్జెట్ వాచ్ జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన వహించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ నేటి మ్యానిఫెస్టోలో ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, అభివృద్ధి ధ్యేయంగా రూపొందించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని, స్వేచ్ఛ, లౌకిక వాదం, సామ్యవాదం ప్రజలందరి మధ్య సోదర భావాన్ని పెంపొందించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని ఆయన అన్నారు. జిల్లా దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కమిటీ మెంబర్ గుమ్మళ్ళ నరసింహారావు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా 2023- 24 వినియోగం ప్రధానంగా ఎస్సీ కాంపోనెంట్ 20, 005 కోట్లు,12,418 ఖర్చు గా 62%, ఎస్టీ కాంపౌండ్ నెట్ 6,929.09 కోట్ల కేటాయింపు ఖర్చు3.688.03 ప్రభుత్వ లెక్కల ప్రకారం ఖర్చు చూపించారని ఆయన అన్నారు. దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకులు చప్పిడి వెంగళరావు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖలో 8 పథకాలకు సంబంధించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ 15 కోట్లు అట్రాసిటీ చట్టం ప్రత్యేక కోర్టు కి 18.12 కోట్ల, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరే షన్ కి 8.50 కోట్లు ఈ విధంగా సాంఘి క సంక్షేమ శాఖ ఎనిమిది పథకాలు డబ్బులను '0' శాతం ఖర్చు చేయడం చాలా బాధాకరమని ఎక్కడైనా ప్రభు త్వాలు దళిత గిరిజనుల అభివృద్ధి కోసం కేటాయించిన డబ్బులు వారి అభివృద్ధికి ఖర్చు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ వేము రామాంజనేయులు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుద్ధ కోటి , ఇండియన్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, ఆంధ్ర ప్రజాసమితి పార్టీ నాయకులు గట్టుపల్లి గోపాలరావు, యానాది సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ శ్రీనివాసరావు, దళిత కళామందిర్ రాష్ట్ర కార్యదర్శి చిట్టి మాల సంపత్ కుమార్, ఏఐటీ యూసీ జిల్లా నాయకులు ఎస్.హరి కృష్ణ, ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర నాయకులు జంగ్రాజుపల్లి ఆంజనేయులు, దళిత బహుజన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని, డి.బి, ఆర్. సి ఒంగోలు సిటీ కో-ఆర్డినే టర్ గుత్తి కోటేశ్వరరావు, దర్శి, ముండ్ల మూరు ఏరియా కో-ఆర్డినేటర్స్ గుం టూరు నాగమణి, గోపన బోయిన వెంక ట్రావు, జిల్లాలోని వివిధ మండలాల నుండి ప్రజా సంఘాల నాయ కులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్: 2023-2025 విద్యా సంవత్సరంకు గాను బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ స్పెషల్ ఎడ్యుకేషన్ (బిఇడి ఎస్ఇ/ఐడిడి, హెచ్ఐ) నందు అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించడం జరుగుతున్నది. రిహేబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ వారి ద్వారా అనుమతి పొంది 2023-2025 సంవత్సరముకు గాను బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ స్పెషల్ ఎడ్యుకేషన్ నందు రెండు సంవత్సరముల ప్రత్యేక విద్యలో ఉపాధ్యాయ శిక్షణకుగాను అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించడము జరిగినది. ఆదికవి నన్నయ్య విశ్వ విద్యాలయం, రాజమహేంద్రవరము అనుబంధం పొందిన ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ, ప్రత్యేక ఉపాధ్యాయ శిక్షణా కళాశాల, కాకినాడ నందు మెంటల్ రిటార్డేషన్, ఏలూరు నందు వినికిడి సమస్య కోర్సుల నందు అడ్మిషన్లు స్వీకరించడం జరుగుతున్నదని సంస్థ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ ఎస్.పి.రెడ్డి ఒక ప్రకటనలో తెలియచేశారు. ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ నందు ఓసి వారికి 50 శాతం, బిసి, ఎస్సీ, ఎస్టీ, పిహెచ్ వారికి 45 శాతం మార్కుల ఉత్తీర్ణత పొందిన యువతీ యువకులు అర్హులనీ, ఈ కోర్సు పూర్తిచేసిన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే నడపబడుచున్న 'సమగ్ర శిక్షా అభియాన్ (రాజీవ్ విద్యామిషన్) ఐ.ఇ.డి రిసోర్సు టీచర్లుగా, జిల్లా స్థాయి టీచర్స్ సెలక్షన్ డి.ఎస్.సి. అర్హులని అలాగే ప్రత్యేక విద్యలో ఉపాధ్యాయ శిక్షణకు చేసిన వారు ప్రత్యేక డి.ఎస్.సి లో స్కూలు అసిస్టెంట్స్‌కు కూడా అర్హులని అలాగే ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలలో ఉద్యోగము పొందవచ్చు అని తెలియచేశారు. ఈ కోర్సులకు సంభధించిన ఖాళీలు పరిమితంగా ఉన్నందున ఆశక్తిగల అభ్యర్థులు ఈ నెల 28వ తేది లోపు కింద ఇచ్చిన చిరునామాలకు వచ్చి ఎవరైతే ముందుగా వచ్చి అడ్మిషన్ తీసుకుంటారో వారికి ప్రాధాన్యత ఇవ్వడము జరుగుతుంది. పూర్తి వివరాలకు ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్, ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ, ప్రత్యేక ఉపాధ్యాయ శిక్షణా కళాశాల, ఉమామనోవికాస నగర్, వాకలపూడి పంచాయితీ, కాకినాడ నందు అలాగే పరివర్థన్ బధిరుల ప్రత్యేక పాఠశాల, శనివారపు పేట, దత్తాశ్రమం రోడ్డు, ఏలూరు నందు సంప్రదించగలరు. ఫోన్ నెం. 9440119828, 9948600642, 7981260637, 9491220349, 9704568159కు కాల్ చేసి వివరాలు తెలుసుకోగలరన్నారు.

## మానసిక వికలాంగుల పాఠశాలకు సరుకులు పంపిణీ



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మైనారిటీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లి సూచనల మేరకు మంగళవారం మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లో ఉన్న స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాల యందు సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగినది. మానసిక వికలాంగులైన చిన్నారుల కొరకు ఆ పాఠశాలలో బియ్యం బస్తా, వంటనూనె మరియు విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీ జరిగినది. కమిటీ అధ్యక్షులు మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలలో మైనార్టీ హక్కుల పరిరక్షణ కమిటీ మరియు కమిటీ సభ్యులు ముందుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు షేక్ తాజ్ మహమ్మద్ హుస్సేన్ ,ఉపాధ్యక్షులు లాడిలే కబీర్, నియోజకవర్గ ఇన్చార్జి షేక్ మున్వర్ సెక్రటరీ సయ్యద్ సిలార్ సభ్యులు అజ్మతుల్లా, ఇమామ్, పాఠశాల ప్రిన్సిపాల్ భాను, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్‌లో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు స్వచ్ఛంద రక్తదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన స్వచ్ఛంద సంస్థ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు 19 మంది ఒంగోలు సంతపేట రెడ్ క్రాస్‌కి వచ్చి రక్త దానం చేశారు. ఈ సంస్థ అధ్యక్షులు డాక్టర్ మహబూబ్ అలీ, కన్వీనర్ నాగేశ్వరావు సమావేశకర్త జిలాని బాషా, మిగిలిన సభ్యులు సలహాదారులుగా వ్యవహరిస్తున్నారు, ఈ సంస్థ సభ్యులు ప్రతి సంవత్సరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్త దానం చేస్తుంటారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ అలీ, నాగేశ్వరావు, జిలాని బాషా, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు కన్వీనర్ మంగళగిరి నరసింహారావు, డా.సుధాకర్, టెక్నీషియన్స్ సంతోష్, సింధూరలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక బస్ స్టాండ్ సెంటర్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా - లింక్ వర్కర్స్ స్కీం జిల్లా అధికారి గాలి స్వరూప్ కుమార్ ఆధ్వర్యంలో కళాజాతర నాట్య మండలి జయరావు బృందంచే హెచ్ఐవి/ఎయిడ్స్ ఏలా వస్తుంది ఏలా రాదు జాగ్రత్తల గురించి ప్రతి అలైంగిక సంబంధంలో కండోమ్ వాడాలి సుఖ వ్యాధుల గురించి, టిబి గురించి నాటక రూపంలో ప్రదర్శన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ స్కీం స్థానిక లింక్ వర్కర్ విజయలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అరటి తోటను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జయరామాపురం గ్రామంలోని ఎస్సీ హరిజనవాడకు చెందిన నందం ప్రభాకర్ రావు అనే సన్నకారు రైతు పంటకు వచ్చిన అరటి తోటను గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డండ్లతో నరికి నాశనం చేసినారు. గతంలో కూడా అదే గ్రామంలో మోడీ కాశి రావు అనే రైతు మిరప తోటను కూడా గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డళ్లతో నరికి నాశనం చేశారు.

## మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై జరిగిన అత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- దోషులను వెంటనే శిక్షించాలి
- దర్శి జనసేన నేత గరికపాటి వెంకట్

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడడాన్ని దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఖండించారు. వైసీపీ ప్రభుత్వంలో గుర్తింపు పొందిన నాయకులకే రక్షణ లేకపోతే సామాన్యులకు రక్షణ ఎలా ఉంటుందని గరికపాటి ధ్వజమెత్తారు. ఈ ఘాతకానికి ఎవరు ఒడికట్టారు. వెంటనే నెగ్గు తేల్చి దోషులను శిక్షించాలని గరికపాటి డిమాండ్ చేశారు. ముండ్లమూరు మండలం పూరిమెట్ల గ్రామానికి చెందిన మా రెడ్డి శ్రీనివాసరెడ్డి వివాద రహితుడని, రాజకీయంగానే ఈ దాడి జరిగి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. పోలీస్ ఉన్నతాధికారులు కేసు నమోదు చేసి బాధ్యులను శిక్షించాలని గరికపాటి వెంకట్ కోరారు.

## ఏజీపీగా దాసరి సంగీతరావు బాధ్యతలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నూతన అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది (ఏ.జి.పి)గా ప్రముఖ సీనియర్ న్యాయవాది దాసరి సంగీతరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గిద్దలూరు మండలం ఆదిమూర్తిపల్లే పంచాయతి జమ్ముల్లపల్లే గ్రామానికి చెందిన సంగీతరావు సంజీవరాయునిపేటలో ప్రాథమిక విద్య పూర్తి చేశారు. గిద్దలూరులోని ఎస్‌వి డిగ్రీ, పిజి కళాశాలలో బిఏ, ఎం.ఏ అభ్యసించారు. తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్ర విద్య ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.ఎం పూర్తి చేసి పట్టా అందుకున్నారు. 21 సంవత్సరాలుగా న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తూ గుర్తింపు పొందారు. ఇప్పటి వరకు ఏజీపీగా వ్యవహరించిన వల్లెల వెంకటరామిరెడ్డి నుండి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కోర్టులోని న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన సీఎం వై.యస్ జగన్మోహన్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారు లు సజ్జల రామకృష్ణారెడ్డికి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబుకి కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యార్థులకు ఉయ్యాలవాడపై వ్యాసరచన పోటీలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదలకొండపల్లె నందు చదువుతున్న విద్యార్థులకు గుర్రంకొండ నరసింహులు ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత మేనేజర్ ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత చరిత్రపై వ్యాసరచన నిర్వహించడం జరిగింది. ఈ నెల 22 బేస్తవారం రోజు విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో జరిగే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్రమం దృష్టిలో ఉంచుకొని వ్యాసరచన పోటీలు నిర్వహించామని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కమిటీ సభ్యులు బి.యస్.నారాయణరెడ్డి సంఘ సేవకులు తెలిపారు. వ్యాసరచన పోటీలు విద్యార్థులల్లో సామాజిక స్పృహ, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ధైర్య సాహసాన్ని నింపుకొని ముందుకు వెళ్లడానికి మనో ధైర్యాన్నిస్తుందన్నారు. వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నారని డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కమిటీ సభ్యులు గుర్రంకొండ నరసింహులు, హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు వాలంటీర్లు

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వాలంటీర్లు వారదులుగా పనిచేస్తున్నారని వైకాపా అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గ్రామ మరియు వార్డు వాలంటీర్లకు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం జరిగింది. మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ హనిమిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాలంటీర్ జగనన్న అమలపరుస్తున్న సంక్షేమ పథకాలను వారి క్లస్టర్ పరిధిలో వివరించాలన్నారు. అనంతరం ప్రజలకు మెరుగైన సేవలు అందించిన వాలంటీర్లకు సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్తేరమ్మ చైర్మన్లు పద్మేష్, అనంతలక్ష్మి, మేనేజర్ శ్రీదేవి, ఏ ఈ మరియదాసు, కౌన్సిలర్లతోపాటు వివిధ హోదాలలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓటుతో వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం చెబుదాం

- ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేసిన బొల్లా నరసింహారావు

పామూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి టిడిపి, జనసేన ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని టిడిపి యువ నాయకులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా



నరసింహారావు అన్నారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని సిఎస్ పురం రోడ్డులో బాబు ఘూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేశారు. ప్రజలు పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో బంగాళాఖాతంలో కలిపి టిడిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సయ్యద్ అమీర్ బాబు, యర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, ఉప్పలపాటి హరిబాబు, డివి మనోహర్, గుత్తి మహేష్, పిష్ రంతుల్లా, ఆర్‌ఆర్ రఫీ, పోకా వినోద్, రహిమాన్ ఖాజా రంతుల్లా, దేవరపు మాల్యాద్రి పాల్గొన్నారు.

## దుర్గమ్మ సేవలో ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి మంగళవారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. వీరికి ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు సాధారంగా స్వాగతం పలికారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, పట్టు వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్యానికి రక్ష

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం మండలంలోని కంకణంపాడు సచివాలయ పరిధిలో మంగళ వారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ పరిపాలన అధికారి మహబూబ్ బాషా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని అన్నారు ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు పిహెచ్సి డాక్టర్స్ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి మహబూబ్ బాషా, మండల పరిషత్ సిబ్బంది పీహెచ్సీ డాక్టర్స్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, సర్పంచ్ విమలమ్మ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యం

కనిగిరి, మేజర్‌న్యూస్: సామజిక న్యాయమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సంద౯ర్భంగా కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె.భరత్ చంద్ర నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని కృష్ణ చైతన్య జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు సామాజిక న్యాయంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడు సమాజాలు, ఆర్థిక వ్యవస్థలు మరింత సమన్వయంతో పనిచేయగలవనే ఉద్దేశంతో ఈ రోజును ప్రతి ఏడాది జరుపుకుంటారని అన్నారు. 2007న, ఐక్యరాజ్యసమితి ఫిబ్రవరి 20ని వార్షిక ప్రపంచ సామాజిక న్యాయ దినోత్స వంగా ప్రకటించిందని నిరుద్యోగం, శారీరక, లింగ వివక్ష, మతోన్మాదం, మతపరమైన పక్షపాతం, నిరక్షరాస్యత ఇంకా పక్షపాతాలను తొలగించడానికి అన్ని వర్గాల ప్రజలను ఒక దగ్గరికి తీసుకురావడమే ఈ రోజు యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాది పాశం పిచ్చయ్య, ఎస్‌బిసిసి జిల్లా సభ్యులు, కిరణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజారోగ్యం లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదరబుజ్జి అన్నారు. మంగళవారం జగనన్న ఆరోగ్యసురక్ష రెండవవిడత కార్యక్రమం కోవిలంపాడు సచివాలయం పరిధిలో స్థానిక పాఠశాల ఆవరణలో



నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామంలోని పలువురికి వివిధరకాల వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని రాష్ట్రప్రభుత్వం గ్రామీణప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రముఖ వైద్యబృందాన్ని పంపించి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నట్లు అదేవిధంగా ప్రతిఒక్కరూ శక్తివంతమైన మంచి పోషకాహార పదార్థాలు తీసుకుని ఆరోగ్యంపట్ల తగుజాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం కల్పిస్తున్న జగనన్న ఆరోగ్యసురక్ష అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని అన్నారు.ఈకార్యక్రమంలో యంపిడిఓ జి.కృష్ణయ్య, సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి, వైద్యాధికారి డాక్టర్ మురళి, కార్యదర్శి మహేష్, పారిశ్రామికవేత్త గోను చంద్రశేఖరరెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఆరోగ్యసిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గంటా రమణయ్యను కలిసిన కాంగ్రెస్ నేతలు

పామూరు, మేజర్‌న్యూస్: వైకాపా మండల నాయకులు ప్రముఖ రియల్టర్ గంటా రమణయ్యను కాంగ్రెస్ నేతలు భేటీ అయ్యారు. వగ్గంపల్లి గ్రామంలోని గంటా క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ కాంగ్రెస్ పిసిసి సభ్యులు పిల్లి వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్యావల మౌలాలి మర్యాదపూర్వకంగా కలిశారు. గంటా రమణయ్య చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. సొంత ప్రయోజనాల కంటే పేద ప్రజల ప్రయోజనాలే మిన్న అంటూ పలుసేవ కార్యక్రమాలలో దూసుకుపోతున్న గంటా రమణయ్య పాత గూటికి(కాంగ్రెస్)లోకి రావాలంటూ సుదీర్ఘంగా మంతనాలు జరిపారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందని మీరు చేసిన కార్యక్రమాలు చాలా బాగున్నాయని వైసీపీ వీడి కాంగ్రెస్‌లోకి రావాలని కోరారు. ఈ సందర్భంగా గంటా రమణయ్య మాట్లాడుతూ తన అనుచరులతో సంప్రదించి రాజకీయ





భవిషత్తు నిర్ణయం త్వరలో ప్రకటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ సుభాని బాషా, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ చైర్మన్ సయ్యాద్ పాచ్చ హుస్సేన్ పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిని శిక్షించండి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: అనంతపురం జిల్లా రాప్తాడులో రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించి నటువంటి సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్‌పై దాడి జరగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆ దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ప్రజా గొంతుక నొక్కడం రాజ్యాంగబద్ధంగా క్షమిం



చరాని నేరం అని సంతనూతలపాడు నియోజకవర్గ జర్నలిస్టులు చీమకుర్తిలోని పోలీస్ స్టేషన్లలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు రమణా రావు, బి.హరి, బి.వాసు, జి.హరి, పి.చంద్ర, ఎం.మురళీ, డి.అనిల్, పి.ఆంజనేయులు, జి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శేషమహల్‌లో ఉచితంగా రాజధాని ఫైల్స్ చిత్రం

**- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి పువ్వాడి వెంకటేశ్వర్లు**

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శేష మహల్ థియేటర్ లో నేడు రాజధాని ఫైల్స్ చలనచిత్రాన్ని నాలుగు సోలు ఉచితంగా ప్రేక్షకుల కొరకు ప్రదర్శించడం జరుగుతుందని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు. రాజధాని ఫైల్స్ చలనచిత్రాన్ని ప్రతి ఒక్కరు వీక్షించాలని ఆయన కోరారు.



## జర్నలిస్టులపై దాడులు దారుణం

**- నిరసనలో పువ్వాడి వెంకటేశ్వర్లు**

పామూరు, మేజర్‌న్యూస్: జర్నలిస్టులపై వైసీపీ అల్లరిమూకలు దాడులు చేయడం దారుణం అని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన




దాడికి నిరసనగా మంగళవారం సాయంత్రం టిడిపి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయం వద్ద నుంచి ర్యాలీగా నల్ల రిబ్బన్లు ధరించి మమ్మీ డాడీ ప్రాంతం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని తక్షణమే గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, మన్నం రమణయ్య, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు(బెంగుళూరు), ఫిష్ రహంతుల్లా, డోలా శేషాద్రి, ఉప్పలపాటి హరిబాబు, డివి మనోహర్, గుత్తి మహేష్, మండ్ల రమణయ్య, గోళ్ళ వీరబాబు, దేవరపు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక పాల దిగుబడి

కనిగిరి, మేజర్‌న్యూస్: అధిక పాల ఉత్పత్తికి శరీర పోషణ, మంచి పోషక ఆహారంతోనే అధిక దిగుబడి సాధ్యమవుతుందని దర్శి కెవికె విజ్ఞాన కేంద్రం పశు విభాగ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.లీలా కృష్ణ అన్నారు. మండలంలోని చాకిరాల గ్రామంలో పాడి రైతులకు అవగాహన మరియు శిక్షణ



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లీలా కృష్ణ మాట్లాడుతూ పశువులలో ఖనిజ లవణాల లోపాల వలన వచ్చే సమస్యలను అధిగమించడానికి ప్రతి పశువుకు 50 నుండి 80 గ్రాముల చొప్పున ఖనిజ లవణాలు ఉన్న మిశ్రమాన్ని దానాతో గేదెలకు అందివ్వాలని తద్వారా పాలల్లో అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. మంచి పశుగ్రాసం ఇవ్వడం వలన క్రమం తప్పకుండా రైతు భరోసా కేంద్రం దగ్గర వెటర్నరీ డాక్టర్ తో వ్యాక్సిన్ వేయించుకున్న ట్లైతే పాలల్లో అధిక దిగుబడి వస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాడి రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం దుర్వినియోగం

**అద్దంకి మున్సిపల్ సమావేశంలో తెదేపా కౌన్సిలర్ల ఆందోళన**





అద్దంకి, మేజర్ న్యూస్: ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తున్నారంటూ తెదేపా కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. అద్దంకి పురపాలక సమావేశం మంగళవారం ఉదయం చైర్పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షతన జరిగింది. అజెండాలో 50 అంశాలను పొందుపరిచి చదవడం ప్రారంభించారు. అజండా చదవటం ప్రారంభమైన కొద్దిసేపటికి తెదేపా కౌన్సిలర్లు అడ్డు తగిలారు. వైయస్సార్ ఆసరా పేరుతో అధికార పార్టీ ఇన్చార్జి పాల్గొనే కార్యక్రమానికి 10 లక్షల కేటాయించడాన్ని తెదేపా కౌన్సిలర్లు ప్రశ్నించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారంటూ ఆరోపణలు చేశారు. అధికార పార్టీ నేతల మెప్పు పొందడం కోసం లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డులలో అభివృద్ధి పనులు చేయకపోగా పారిశుధ్యం అధ్వానంగా ఉందన్నారు. ఈ నిధులను దోమలను నియంత్రించేందుకు, పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ఖర్చు చేయవచ్చు కదా అంటూ ప్రశ్నించారు. మంచినీటి సరఫరా, వీధి దీపాలు సక్రమంగా వెళ్ళకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న వేసవికాలం దృష్ట్యా వార్డులలో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు.ఎన్ఎస్పి కాలువ అంచున ఉన్న చల్లచెట్ల తొలగింపుకు ఎన్నిసార్లు నిధులు కేటాయిస్తారని ఫాగింగ్ యంత్రాల కొనుగోలు, అద్దె పేరుతో ఎన్నిసార్లు బిల్లులు ప్రవేశపెడతారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అందుకు కమిషనర్ సమాధానం చెబుతూ బుధవారం నుంచి అన్ని వార్డులలో పర్యటిస్తానని, అత్యవసర పనులను గుర్తించి వెంటనే ఆ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మొత్తం 50 అంశాలతో కూడిన అజెండాను 30 నిమిషాల్లో చదవడం పూర్తిచేసి ఆమోదించారు.పట్టణ పరిధిలోని మూడు జగనన్న కాలనీలలో ఆర్చి గేట్ల నిర్మాణానికి 96.30 లక్షల నిధులు మినహా అభివృద్ధి పనులన్నీ సాధారణ నిధులే కేటాయించారు.

## వేలం పాటలో పెరిగిన ఆదాయం

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పురపాలక సంఘ పరిధిలో ఆశీలు వసూలు ఆదాయం పెరిగింది. పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఆశీలు వసూలు చేసుకునేందుకు బహిరంగ వేలం పాటను మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఒక్కొక్కరు 50 వేల రూపాయల చొప్పున



నలుగురు వ్యక్తులు దరావత్తు చెల్లించి పాటలో పాల్గొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఆశీలు వసూలు చేసుకొనేందుకు నిర్వహించిన ఈ వేలం పాటలో నాగూర్ మీరావలి అత్యధికంగా 7.60 లక్షలకు హెచ్చు పాట పాడి దక్కించుకున్నారు. గత ఏడాది వచ్చిన 5.71 లక్షల ఆదాయం తో ఈ ఏడాది ఆదాయాన్ని పోలిస్తే 1.89 లక్షల ఆదాయం పెరిగినట్లయింది. ఈ పాటలో మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, మేనేజర్ శ్రీదేవి, ఆర్ ఐ అర్జున్, పాటదారులు పాల్గొన్నారు.

## మర్రేడు శ్రీనివాసరెడ్డిపై దాడిని ఖండించిన కేలం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగు రైతు విభాగ అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని ఖండిస్తూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కనిగిరి నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి వెలిగండ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం వారిపై దాడులు చేస్తున్నార దీనిని రాష్ట్ర ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. మరేడి శ్రీనివాసులుపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.



## మర్రెడ్డిని పరామర్శించిన గోరంట్ల రవికుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగు రైతు సంగం అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి పై జరిగిన దాడిని టిడిపి సీనియర్ నాయకులు గోరంట్ల రవికుమార్ తీవ్రంగా ఖండించారు. భౌతిక దాడులు హేయమైన చర్య అని, భౌతిక దాడులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులకే రక్షణ లేక పోతే, సామాన్య ప్రజలకు రక్షణ ఎలా ఉంటుందంటూ గోరంట్ల ప్రశ్నించారు. మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై భౌతిక దాడికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలంటూ గోరంట్ల రవికుమార్ డిమాండ్ చేశారు. సంఘమిత్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని కలిసి గోరంట్ల రవికుమార్ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు గోరంట్ల సూచించారు.



## నేడు అద్దంకిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం పట్టణంలోని అంబేద్కర్ భవన్ నందు బుధవారం జరుగుతుందని పిసిసి మెంబర్ కోరే సురేంద్రనాథ్ తెలిపారు. బుధవారం ఉదయం 10:30 కు నియోజకవర్గ నాయకులు అడుసుమల్లి కిషోర్ బాబు పర్యవేక్షణలో జరిగే ఈ సమావేశానికి మాజీ కేంద్రమంత్రి జేడీ శీలం ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు, పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, జనరల్ సెక్రటరీ తోట శివ నాగేశ్వరరావు, బాపట్ల జిల్లా సమన్వయకర్త ధూళిపాళ్ల కళ్యాణ్ చక్రవర్తి తో పాటు జిల్లా పెద్దలు పాల్గొంటారని నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో వరుస తనిఖీలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల తహసీల్దార్ కార్యా లయం వద్ద గల బండ్ల ఆదేమ్మ మెమోరియల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే కరణం బలరాం ఇటీవలే తనిఖీ నిర్వహించడం జరిగింది. అదే విధంగా మంగళవారం మండల అభివృద్ధి అధికారి రూతమ్మ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా సిబ్బంది హాజరు పట్టిక, మందుల నిల్వలు, ఆమె పరిశీలించారు. డ్యూటీ డాక్టర్ బాలరాజును హాస్పిటల్ అవసరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, అప్పుడే ప్రజలకు విశ్వసనీయత పెరిగి వైద్యం కోసం రావడం జరుగుతున్నాడని సూచించారు.

## నూతన యస్ఐ ప్రేమ్ కుమార్‌ను కలిసిన మైనారిటీ నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల స్థానిక పోలీసు స్టేషన్ యస్ఐగా భాద్యతలు చేపట్టిన జి.ప్రేమ్ కుమార్‌ను వైసిపి మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి (సర్పంచ్), హ్యూమన్ రైట్స్ సమన్వయకర్త డాక్టర్ షేక్ గౌస్ బాషాలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుజ్జి, బాషాలు యస్ఐకు పుష్పగుచ్ఛం అందజేసి అనంతరం శాలువాతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా యస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరి రక్షణకు సహకరించి గ్రామాల్లో వివాదాలకు ఘర్షణలకు తావులేకుండా చూడాలని మీగ్రామాల్లో ప్రజలకు వివరించి శాంతిభద్రతలకు సహకరించాలని సూచించారు.



## కొండికందుకూరులో వాలంటీర్లకు అభినందన కార్యక్రమం

కందుకూరు, మేజర్‌న్యూస్: వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సేవలను అందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని కొండికందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య అన్నారు.



మంగళవారం సర్పంచ్ అధ్యక్షతన కందుకూరు మండలం ఎంపీడీవో ప్రమీల రాణి గారి ఆధ్వర్యంలో కొండికందుకూరు గ్రామ సచివాలయంలో వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 12 మంది వాలంటీర్లకు సేవా మిత్రా అవార్డులు అందజేశారు. సేవా మిత్ర అవార్డు కింద అందరికీ 15000 వారి బ్యాంక్ అకౌంట్ కు ప్రభుత్వం వారు జమ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన డిప్యూటీ తాసిల్దార్

హనుమంతుడిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌ను పరిశీలించిన డిప్యూటీ తాసిల్దార్ ఈ



సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఎన్నికల సమయం ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పులి శివ నాగరాజు, ఎంఈఓ రమణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఎన్ఆర్ ఆధ్వర్యంలో నేడు రాజధాని ఫైల్స్ ఉచిత ప్రదర్శన




కందుకూరు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కోసం భూములిచ్చి ప్రస్తుత ప్రభుత్వం వైఖరితో అన్యాయానికి గురైన అమరావతి రైతుల కన్నీటి వ్యధను తెలియచేస్తూ ఇటీవల విడుదలైన రాజధాని ఫైల్స్ చిత్రాన్ని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో ఉచిత ప్రదర్శన నిర్వహించనున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల కోసం ఈనెల 21వ తేదిన యువరాజ్ థియేటర్ నందు ఉచితంగా ప్రదర్శించడం జరుగుతుందని కావున కావున ప్రతి ఒక్కరూ సినిమాను చూసి రైతులకు సంఘీభావం తెలియచేయాలని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఒకప్రకటనలో తెలిపింది.

## మృతుడు ముసలయ్యకు ఘన నివాళి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక అంబేద్కర్ నగర్‌కు చెందిన మార్పూడి ముసలయ్య సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ముసలయ్య భౌతికాయనికి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్. విజయ్ కుమార్, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు ఘన నివాళలు అర్పించారు. వీరు వెంట మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, బాపట్ల పార్లమెంట్ ఎస్సి సెక్రటరీ రంపతోటి అంకారావు, బాపట్ల పార్లమెంట్ సెక్రటరీ తన్నీరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉయ్యాలవాడ వర్ధంతిని యుద్ధ వీరుల సన్మాన సభను విజయవంతం చేయండి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని విట్టసుబ్బరత్నం కళ్యాణమండపం నందు 22వ తేది బేస్తవారము మధ్యాహ్నం మూడు గంటల నుండి మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధులు యుద్ధవీరుడు వీర సింహం అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 177వ వర్ధంతి సందర్భంగా వీరమరణం పొందిన యుద్ధ వీరులకు సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంగళవారం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ ఆఫీసు నందు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కమిటీ సభ్యులు బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఏపీ టూరిజం శాఖ రాష్ట్ర డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆర్మీలో ఉండి ప్రమాదంలో చనిపోయిన వారికి యుద్ధంలో పాల్గొని రిటైర్ అయిన వారికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాలు దుశ్శాలువాతో సత్కరిస్తున్నామని అలాగే కవులు కళాకారులకు



చెక్క భజన గురువులకు వంద సంవత్సరాలు దాటిన వారికి బహు కుటుంబాల వారికి సత్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కమిటీ సభ్యులు, ఏపీ టూరిజం శాఖ రాష్ట్ర డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి, పిడతల రమేష్ రెడ్డి, బాదుల్లా, రెడ్డి మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు టీడీపీకే తగును

### -సర్పంచ్ వీరమల్లు శ్రీను

కందుకూరు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అసత్య ప్రచారాలు చేయడంలో టిడిపి ముందంజలో ఉంటుంది అందుకు మరో నిదర్శనంగా మండలంలోని పలుకూరు గ్రామంలో వైసీపీ కార్యకర్తలు టిడిపిలో భారీ చేరికలని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సోషల్ మీడియా, మీడియాలో ప్రచారం చేయడమే నని పలుకూరు సర్పంచ్ వీరమల్లు శ్రీను అన్నారు. నిజానికి గత రెండు రోజుల క్రితం పలుకూరు నుండి వైసీపీ కార్యకర్తలు టిడిపిలో పలుకూరు టిడిపి నాయకులు నార్నే రోశయ్య ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో చేరారని చెప్పడం జరిగింది. అయితే నిజానికి టిడిపిలో చేరిన వారు పలుకూరు గ్రామస్తులకు సంభందించిన వారు ఇద్దరు మాత్రమే అని, మిగిలిన వారు టిడిపికి సంభందించిన కార్యకర్తలేనని తెలిపారు. కందుకూరు టిడిపి నాయకులు సొంత ఇమేజ్ పెంచుకునే ఉద్దేశ్యంతో నార్నే రోశయ్య ఉత్సాహపడుతూ పలుకూరుకు సంబంధం లేని వ్యక్తులను తీసుకొని వెళ్లి వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరారని చెప్పటం సరికాదని ఆయన అన్నారు. కందుకూరులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిని వైసిపి అధిష్టానం మార్చారని దాంతో ఇకపై కందుకూరులో టీడీపీ విజయం సాధించడం తథ్యమని టీడీపీ నాయకులు ఆనందంలో ఉన్నట్టుంది అని, అది అల్ప సంతోషమేనని ఆయన ఎద్దేవా చేశారు. నిజానికి 2024 ఎన్నికల్లో కందుకూరులో మానుగుంట మహీధర రెడ్డి నాయకత్వంలోనే వైసిపి జెండా ఎగరవేయడం జరుగుతుందని ఆయన అన్నారు. టీడీపీ నాయకులు తప్పుడు రాజకీయాలు మానుకోవాలని లేదంటే ప్రజల చేతిలో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని అన్నారు.



## వైకాపాకు రోజులు దగ్గర పడ్డాయి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని జగన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయాని, వైకాపాను బంగాళాఖాతంలో ప్రజలు కలపటం ఖాయమని టిడిపి సీనియర్ నాయకులు జి. నారాయణ రెడ్డి అన్నారు. ప్రతి పల్లెకు, టీడీపీ ప్రజాయాత్ర, మండలంలోని పులిపాడుల, గుద్దేటి నారాయణ రెడ్డి అధ్యక తనాసమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మాట్లాడుతూ, రాష్టంలో వ్యవస్టులు అన్ని వైసీపీ ప్రభుత్వం సర్వ నాశనం చేసింది అని అన్నారు. రాష్టంలో మహిళకు భద్రత లేకుండా ఉంది అన్నారు. టీడీపీ హయాంలో మహిళలు కు, డ్వాక్రా సంఘాల ద్వారా, మహిళలను ఉన్నత స్థానంకు తెచ్చారని, ఈ రోజు ఆ పరిస్థితి లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో రమణ రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.



## ప్రత్యేక పూజల్లో గునుపూడి దంపతులు

పొదిలి, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు గునుపూడి భాస్కర్, మాధవిల వివాహ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. బంధువులు, మిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భాస్కర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో భాస్కర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు దంపతులకు పట్టు వస్త్రాలను అందచేశారు. పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు.



## ఫోటో గ్రాఫర్‌పై మూకదాడి హేయం

### -ఏపియుడబ్లుజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి.సుబ్బారావు

పొదిలి,మేజర్‌న్యూస్ : ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ శ్రీకృష్ణపై,రాప్తాడులో వైసీపీ కార్యకర్తల మూకదాడి హేయమని, కారకులపైప్రత్యయత్నం కేసు నమోదు చేయాలని ఏపి వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పొదిలిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మీడియా స్వేచ్ఛను కాపాడేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రజా, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమాల్లో పాల్గొని మద్దతు తెలపటం శుభపరిణామమన్నారు. 22 జిల్లాల్లో 70 కేంద్రాల్లో జర్నలిస్టులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనటం సంఘాల ఐక్యత, దాడి తీవ్రతను తెలుపుతుందన్నారు. సిఎం జగన్‌మోహనరెడ్డి జరిగిన దాడిని ఖండించాలన్నారు. దాడి సమయంలో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నుంచి దాడికి సంబందించిన వివరాలను తెప్పించుకుని, దోషులపై హత్యయత్నం కేసు నమోదు చే యాలని డిజిపిని జర్నలిస్టు యూనియన్ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ప్రత్యక్షంగా చూసిన దాడికి సంబందించి కారకులపై చర్యలు తీసుకోకపోవటం పోలీస్ వ్యవస్థకు మచ్చగా మిగులుతుందన్నారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడకుండా సిఎం జగన్‌మోహనరెడ్డి వారి కార్యకర్తలను అదుపులో పెట్టుకోవాలన్నారు. దాడులు జరగకుండా, జరిగిన వెంటనే దోషులపై కఠిన చర్యలు తీసుకునేలా ఉన్న చట్టాలు అమలు చేయటంతో పాటు, కొత్త చట్టాలు చేయాలన్నారు. ఏపి వర్కింగ్‌జర్నలిస్ట్ యూనియన్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫోటో జర్నలిస్టు యూనియన్, చిన్న, మధ్య తరహా పత్రికల సంఘాలు, అసోసియేషన్‌లు ఐక్యంగా ఛలో అనంతపురం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జర్నలిస్ట్ సంఘాలతో పాటు, ప్రజా స్వామికవాదులు, పౌరహక్కుల సంఘాలు, ప్రజా, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల వారు ఉద్యమానికి సహకారం అందించాలన్నారు. ఛలో అనంతపురం కార్యక్రమం తరువాత కూడా ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. సమావేశంలో జర్నలిస్టులు వి.వేణు, నర్రా వెంకటేశ్వరరెడ్డి, మదార్‌వలి, భానుచందర్, ఓ.రాధాకృష్ణ, అహ్మద్, రమణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శివాజీ, కొండయ్య, పిచ్చయ్య, బాజీ, రామారావు, సుబ్బారావు, మందగిరి , ప్రశాంత్, రాయల్, అశోక్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పుల్లారెడ్డి

దర్శి, మేజర్‌న్యూస్: మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కర్ణ పుల్లారెడ్డి నియమితులు అయ్యారు.నాకు పదవి రావటానికి కృషి చేసిన దరిశి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్లూరి కొండారెడ్డిగా కిపిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి, ఏఐసిసీ సెక్రెటరీ సిరిమల్లె ప్రసాద్ ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## కోవూరులో వాలంటీర్లకు అభినందనకార్యక్రమం



కందుకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కోవూరు గ్రామంలో వాలంటీర్లకు అభినందన కార్యక్రమం సర్పంచ్ ఆవుల మాధవరావు అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ సచివాలయంలో జరిగినకార్యక్రమంలో కందుకూరు మండలం ఎంపీడీవో ప్రమీల రాణి ఆధ్వర్యంలో కోవూరు గ్రామ సచివాలయంలో వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## తెదేపాలోకి మోరుబోయిన యోగానంద చేరిక

కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే మోరుబోయిన మాలకొండయ్య కుమారుడు మోరుబోయిన యోగానంద తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది వారిని మన పెద్దాయన దామచర్ల పూర్ణచంద్రరావు మనస్ఫూర్తిగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మన దామచర్ల పూర్ణచంద్రరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని గన్ విజయం సాధించాలి. ఎమ్మెల్యే స్వామిని మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## 20 కుటుంబాలు టిడిపిలో చేరిక



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పాకల గ్రామంలో గల క్రాంతి నగర్ నుంచి వాయల బాబు, చెంబుశంకర్ ఆధ్వర్యంలో క్రాంతి నగర్, చెల్లమ్మ పాలెం నుంచి వాయల హరికృష్ణ ఆరు, కోడూరి మురళీకృష్ణ, కటారి బద్రి, కొండూరు వేణు, ఆవుల వేణు, వాయుల గోపీచంద్, కాటంగిరి రాము, వాయిల తిరుపతి, ప్రలవారి రమేష్, వీరు వీరికి చెందిన 20 కుటుంబాలు వైయస్సార్సీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని మనస్ఫూర్తిగా పార్టీలోకి ఎమ్మెల్యే స్వామి ఆహ్వానించారు.

# వైఎస్ఆర్ కల్యాణమస్తు, షాదీ తోఫాతో ఆర్థిక భరోసా

**5వ విడత నిధులను విడుదల చేసిన సిఎం జగన్మోహన్‌రెడ్డి**

**లబ్ధిదారులకు నగదు చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్**






ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కింద 5వ విడతలో అక్టోబర్, డిసెంబర్ - 2023 మాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 416 మంది లబ్ధిదారులకు రూ.3.43 కోట్ల లబ్ధి కలగడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం తాడేపల్లిలోని ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కింద అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా వధువుల తల్లుల ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని విసి హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, డిఆర్డిఎ పిడి వసుంధర, సచివాలయాల నోడల్ అధికారి ఉషారాణి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, పలువురు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని 416 మంది వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్‌షాదీ తోఫా లబ్ధి దారులకు 3కోట్ల 43లక్షల 50వేల రూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అందచేశారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా 5వ విడత కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈ రోజు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభించారు. జిల్లాలో ఈకార్యక్రమం కింద 416మంది లబ్ధి దారులకు 3కోట్ల 43లక్షల 50వేల రూపాయ లను వారి తల్లుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. ఈ 416 మంది లబ్ధిదారుల్లో ఎస్సీలు 202 మంది, ఎస్టిలు 10 మంది, బీసీలు 196 మంది, మైనారిటీస్ 5 మంది ఇతరులు 3 మంది లబ్ధిదారులు వున్నారన్నారు. ఎస్సి, ఎస్టీల్లో కులాంతర వివాహాలు చేసుకున్నవారికి ఒక లక్షా 20 వేల రూపాయలు, దివ్యాంగుల కేటగిరీ కింద ఒక లక్షా 50వేల రూపాయలు వధువు తల్లి ఖాతాలో ఆర్థిక సహాయం జమ చేయడం జరుగుతుందన్నారు. గత నాలుగు విడతలతో పాటు 5వ విడతతో కలిపి జిల్లాలో మొత్తం 1901 మంది లబ్ధిదారులకు 16.91కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగిందన్నారు. ఇది చాలా చాలా మంచి కార్యక్రమం, ఆడ పిల్లలు పుట్టిన వెంటనే వారి తల్లి దండ్రులు ఒక భారంగా ఆలోచన చేస్తున్న సమయంలో ఆడ పిల్లల పెండ్లి తల్లిదండ్రులకు బారం కాకూడదనే మంచి ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కార్యక్రమం ద్వారా వారికి ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇక్కడికి వచ్చిన జంటలందరు డిగ్రీ, పీజీ వరకు చదువుకొని ఉండటం చాలా సంతోషం అని కలెక్టర్ తెలిపారు. గతంలో జిల్లాలో బాల్య వివాహాలు పెద్ద సంఖ్యలో జరిగేవని, గత రెండు సంవత్సరాల నుండి జిల్లాలో బాల్య వివాహాలు సంఖ్య గణనీయంగా తగ్గాయని కలెక్టర్ తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలియ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఈవిఎం గోడౌన్‌కు కట్టుదిట్టమైన భద్రత





**గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని మామిడిపాలెంలో గల ఎన్నికల ఓటింగ్ యంత్రాల భద్రపరచు గిడ్డంగి భవనాన్ని మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, అధికారులతో కలిసి సందర్శించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా తనిఖీల్లో భాగంగా ఈవియం గోడౌన్‌ను సందర్శించి ఇవియం, వివి పాట్స్ భద్రపరిచిన గోదాము సీల్స్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించి సంబంధిత రిజిష్టర్ నందు సంతకం చేశారు. ఈ సందర్భంగా ఇవియం ప్రాంగణంలో భద్రత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, అధికారులతో కలిసి పరిశీలించారు.

## పిఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: విశాఖపట్నంలోని ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ అండ్ ఫెసిలిటేషన్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో ఒంగోలులోని కావేరి గ్రాండ్లోని కాన్ఫరెన్స్ హాలులో పిఎం విశ్వకర్మ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఐఈడీఎస్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కేఎల్ఎస్ రెడ్డి సమన్వయం చేస్తూ అట్టడుగున్న సాంప్రదాయ చేతి వృత్తిదారులు అందరు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అర్హులందరు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాసరావు, డీఐసీ జనరల్ మేనేజర్ చెన్నుపల్లి శ్రీనివాసాచారి, ప్రకాశం జిల్లా విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షుడు, బాలసుబ్రహ్మణ్యం, డీఆర్డీఏ ప్రతినిధి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రతినిధి అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రకాశం జిల్లా విశ్వబ్రహ్మణ సంఘం మహిళ ప్రతినిధి వినుకొండ శ్యామల, ప్రసన్న లక్ష్మి, 170 మంది కళాకారులు, హస్తకళాకారులు పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# సైకిల్ గుర్తుకు ఓటేయ్యండి: దామచర్ల

**సైకో పాలనను గద్దె దించండి**

**చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యం**

**రంగాయిపాలెంలో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన**





కొత్తపట్నం, ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనం కోసం జనార్ధన్ - బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని కొత్తపట్నం మండలం రంగాయిపాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామచర్ల ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే జరిగే అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. సైకో పాలనను గద్దె దించితేనే మనం స్వచ్ఛగా జీవించ గలమని సూచించారు. తప్పకుండా ప్రతీ ఒక్కరూ ఆలోచించి సైకిల్ గుర్తుకు ఓటేసి టిడిపిని గెలిపించాలని ప్రజలకు దామచర్ల విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ద్వారాబాకుల శ్రీనివాసులరెడ్డి, మూగ పోలరాజు, దాసరి పోలయ్య, గ్యానం సుబ్బారావు, నాలం నరసమ్మ, కత్తి పద్మ, రాఘవరెడ్డి, ఉంగరాల సుబ్బారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ







బాపట్ల,మేజర్‌న్యూస్:బాపట్ల జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో ఫిబ్రవరి 20న మంగళవారం జిల్లాలోని ఎస్సై, ఆపైస్థాయి పోలీసు అధికారులతో ఎస్పీ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్స్ లలో మంచిగా మాట్లాడే పోలీస్ సిబ్బందిని నియమించాలన్నారు. వివిధ సమస్యలతో వచ్చే బాధితులతో సామరస్యంగా మాట్లాడి వారి సమస్యను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామనే భరోసాను వారిలో కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ అనేది చాలా ముఖ్యమని, ఎస్.హెచ్.ఓ తప్పనిసరిగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం రోల్ కాల్ నిర్వహించి సిబ్బంది చెయ్యవలసిన విధులు గురించి, పై అధికారుల సూచించే విధుల గురించి దిశా నిర్దేశం చేయాలన్నారు.గస్తీలు పటిష్టంగా నిర్వహించాలి అప్పుడే నేరాలను కట్టడి చెయ్యగలమన్నారు. పగటిపూట గస్తీ నిర్వహించే పోలీస్ సిబ్బంది బ్యాంకులు, ఎటిఎం లు, నిర్మానుష్యమైన ప్రదేశాలు, బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ లు,రద్దీ ప్రదేశాలలో గస్తీ నిర్వహించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు విడిచిపెట్టే సమయాలలో సదరు ప్రదేశాలలో గస్తీ నిర్వహిస్తూ ఆకతాయిల ఆగడాలను కట్టడి చేయాలన్నారు. రాత్రి గస్తీ నిర్వహించే పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా లాఠీ, విజిల్, టార్చ్ లైట్ వెంటబెట్టుకుని వెళ్లాలని, గస్తీ నిర్వహించే వాహనానికి పోలీస్ సైరన్ ఉండాలన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందుపరిచిన ఈబీట్స్ యాప్ ఉపయోగిస్తూ గస్తీ నిర్వహించాలన్నారు. గస్తీ నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఆ ప్రాంతంలో నివాసం వుండే నేరస్థులు, చెడునడత కలిగిన వారి వివరాలను తెలుసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం అనేక నేరాలకు మూల కారణం బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడమేనని, మద్యం మత్తులో చిన్నచిన్న విషయాలకు కూడా గొడవలు పడి తీవ్ర నేరాలకు పాల్పడుతున్నారని, కనుక బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకుంటే నేరాలు తగ్గుతాయన్నారు. ప్రతిరోజు స్టేషన్ ఎస్.హెచ్.ఓ బహిరంగ ప్రదేశాలలో గస్తీ నిర్వహిస్తూ, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారిని పూర్తి స్థాయిలో కట్టడి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గతంలో సుమారు 700 సిసి కెమెరాలను కొత్తగా ఏర్పాటు చేశామని, వాటి పనితీరును ఎప్పుడికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. సీసీ కెమెరాలు వుండడంవలన ప్రాపర్టీ నేరాలు చాలావరకు తగ్గినాయన్నారు. సిసి కెమెరాలను ఆధారంగా చేసుకొని ఎక్కువ సంఖ్యలో నేరాలను ఛేదించడం జరిగిందన్నారు. రౌడీ షీటర్స్, చెడునడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. వారు మరల ఏదైనా నేరాలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. కౌన్సిలింగ్ కు హాజరుకానీ వారు ఎక్కడ వుంటున్నారు, వారి జీవనవిధానం, మరల ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉన్నదా వంటి విషయాలను తెలుసుకోవాలన్నారు. వేరే పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం వుంటుంటే సంబంధిత స్టేషన్ కు సమాచారం తెలియజెయ్యాలన్నారు. స్టేషన్ పరిధిలో నివాసం వుండే నేరస్థులు, చెడునడత కలిగిన వారి గురించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు పూర్తి అవగాహన ఉండాలన్నారు. వారి పూర్తి వివరాలు షీట్స్ లో నమోదు చెయ్యాలన్నారు. రౌడీ షీటర్స్ నేరాలకు పాల్పడకుండా వారిని బైండోవర్ చెయ్యాలని సూచించారు. రౌడీలు/చెడునడత కలిగిన వారు మరోసారి ఏదైనా నేరానికి పాల్పడితే సంబంధిత స్టేషన్ ఎస్.హెచ్.ఓ పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్స్ పై నమోదైన కేసుల విచారణ వేగవంతంగా నిర్వహించి, తగిన సాక్షాదారాలతో సంబంధిత కోర్టులలో అభియోగపత్రము దాఖలు చేయాలన్నారు. కేసు ట్రయిల్ త్వరగా జరిగే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా సాక్ష్యం చెప్పేవిధముగా తర్ఫీదు ఇచ్చి ముద్దాయిలకు శిక్ష పడేవిధంగా కోర్ట్ ట్రయిల్ మానిటరింగ్ చెయ్యాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ తరుచు స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ఉండాలన్నారు. తద్వారా ప్రజలతో సత్సంబందాలు వుంటాయని, గ్రామాలలో జరిగే విషయాల గురించిన సమాచారం తెలుస్తుందన్నారు. కోడిపందాలు, పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలన్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనల తప్పక పాటించాలని, పోలీస్ అధికారులు సిబ్బంది నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలన్నారు. గత ఎన్నికలలో జరిగిన నేరాలను సమీక్షించి ఆయా ప్రాంతాల్లో ఈసారి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముందస్తు ప్రణాళికలు, చర్యలు అవసరమన్నారు. సెక్టార్ ల వారీగా పోలీస్ ఆఫీసర్ లను నియమించడం జరిగిందని, వారు ప్రతి రోజూ వారి పరిధిలోని గ్రామాలను సందర్శించి, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే అవకాశం వుందా, గతంలో వర్గవిభేదాలు, రాజకీయ గొడవలు జరిగినయా, ఇప్పుడు పరిస్థితులు ఎలావున్నాయి వంటి విషయాలను తెలుసుకోవాలన్నారు. అక్రమ మద్యం, నాటుసారా, నగదు అక్రమ రవాణాను కట్టడి చేయాలన్నారు. అందుకుగాను తరచు వాహన తనిఖీలు, అనుమానిత ప్రాంతాలలో సోదాలు, తరచు కార్డన్ అండ్ సెర్చ్ లు నిర్వహించాలన్నారు. ఎన్నికల ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్ చేయాలన్నారు. మిస్సింగ్ కేసులను చాల సీరియస్ గా తీసుకొని, పిర్యాదు వచ్చిన వెంటనే కేస్ నమోదు చేసుకొని వేగంగా దర్యాప్తు చేయాలన్నారు. మిస్సింగ్ కేసుల దర్యాప్తులో జాప్యం జరిగితే వాటిని ఛేదించడం కష్టతరం అవుతుందని, సాక్షాధారాలు కనుమరుగవుతాయన్నారు. (లేదా) ఏదైనా తీవ్రనేరంగా పరిణమించే అవకాశం ఉంటుందన్నారు. అందువలన మిస్సింగ్ కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమన్నారు. పోక్సో కేసుల్లో పోలీసు అధికారులు దర్యాప్తు, సాక్ష్యాలు సేకరణ, సాంకేతిక నైపుణ్యం, ప్రాసిక్యూషను విచారణపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి, కేసులను నిరంతర పర్యవేక్షించి, ముద్దాయిలకు శిక్షపడేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ %ఆ% నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పి ఓ సి ఎస్ ఓ కేసులు, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సి.ఆర్.పి.సి కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్.బిడబ్ల్యూఎస్ గురించి పోలీస్ అధికారులతో సమీక్షించారు. కేసుల దర్యాప్తులో, ముద్దాయిల అరెస్టులో, పెండింగ్ కేసులను తగ్గించుటలో, నిందితులకు జైలు శిక్ష పడే విధంగా సమర్ధవంతమైన కోర్ట్రైల్ మానిటరింగ్ నిర్వహించుటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి వారికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల డిఎస్పి టి.వెంకటేశులు, చీరాల డిఎస్పి ఎస్.ప్రసాద్ రావు, రేపల్లె డిఎస్పి టి.మురళీకృష్ణ, ఏ.ఆర్.డి.ఎస్.పి ఎస్.చంద్ర మోహన్, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జున రావు, ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్ రెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ పి.మురళీకృష్ణ జిల్లాలోని ఇతర సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతి చెట్టుకు కాసిన ఫలం కోన : అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆవు చేలో మేస్తే దూడ గట్టును మేస్తుందా? కంచె చేను మేసినట్టు, బాపట్ల అభివృద్ధి పేరుతో కోట్లు దండుకుంటున్నాడు.బాపట్ల పట్టణం భీమవారిపాలెం ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు కోన రఘుపతి పై అవినీతి ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ మాట్లాడుతూ చెట్లు పేరు చెప్పి కాయలు అమ్ముకునే రకం కాదని స్వయంకృషితో ఎదిగి రాజకీయాల్లో రాణిస్తూ ప్రజలకు సేవ చేసుకునే వాడిలా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఉంటున్నానే తప్ప బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి లాగా రాజకీయాలలో ఎప్పుడూ అవినీతి చేయలేదని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కోన రఘుపతి పై ఘాటైన విమర్శలు చేశారు. పట్టణంలోని సిటిల్ హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కోన రఘుపతి పై గంజాయి అమ్మిస్తున్నారని, ఇసుక తవ్వకాలు చేస్తున్నారని, వ్యాపారుల వద్ద డబ్బులు దోచుకుంటున్నారని తాను మాట్లాడితే ఆ మాటలకు సమాధానం చెప్పకుండా ఆయన తండ్రి గొప్పవాడని చేసిన గొప్ప పనులు చెప్పడం తప్ప అని మాట్లాడుతూ తనను ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని మాట్లాడారన్నారు.ఆయనపై తాను మాట్లాడిన మాటలు నిజమే అని ఒప్పుకున్నట్లేనని భావిస్తున్నాను అన్నారు. ఆయన తండ్రి గురించి ఎంతో గొప్పగా



చెప్పుకున్నారని క్విట్ -ప్రో-కో ను 40 సంవత్సరాల క్రితమే పరిచయం చేసిన ఘనత రఘుపతి తండ్రికి దక్కిందన్నారు. రైతులకు సాగునీరు,పట్టణ ప్రజలకు తాగునీరు,గంజాయి అమ్మకాలు గురించి మాట్లాడితే ఆయన ఎన్నికల గురించి మాట్లాడుతున్నారాన్నరు. తాను ఓటమిపాలైన విషయాన్ని పదేపదే గుర్తు చేస్తున్నారని ఆయన తండ్రి ప్రభాకరరావు 1983లో,కోన రఘుపతి 2009లో ఓటమి చూడలేదా అని ప్రశ్నించారు. 1983 ఓటమి తర్వాత 20 సంవత్సరాలు పారిపోయిన చరిత్ర వారిదని చెప్పారు.పోరాటం చేయడం తన రక్తంలోనే ఉందని తాను రెండుసార్లు ఓటమి చెందినప్పటికీ ఎక్కడికి పారిపోలేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. నియోజకవర్గంలో 3 వేల కుటుంబాలకు ఏర్పాటు చేసిన పరిశ్రమ ద్వారా ఉపాధి కల్పిస్తున్నాం అన్న విషయం మర్చిపోవద్దు అన్నారు. స్థానిక శాసనసభ్యుడికి రాజకీయం అంటే లాభపక్షతో చేసే వ్యాపారం అని అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. అన్ని గ్రామాలలో పాటు,చీల్ రోడ్డు నందు రామాలయం తొలగించి మీ తండ్రి విగ్రహం పెట్టాలా అని, తండ్రి మీద ప్రేమ చూపించే ఆయన స్మారకంగా బాపట్లలో కనీసం సమాధి కూడా ఎందుకు నిర్మించలేదని విమర్శించారు. భారతదేశ చరిత్రలో మూడు సంవత్సరాలలో మూడు చోట్ల బదిలీ అయ్యి చివరికి బర్తరఫ్ అయిన గవర్నర్ ప్రఖ్యాతి ఆయనకి మాత్రమే సొంతమని వివరించారు. బాపట్లకి కోన రఘుపతి లాంటి అత్యంత అవినీతిపరుడుని అందించిన ఘనత కూడా ఆ తండ్రికి దక్కుతుందన్నారు. అసైన్డ్ భూముల్లో అడ్డగోలుగా ఇసక తవ్వకాలతో సంపాదన చేస్తున్నవా లేదా అని ప్రశ్నించారు. నిర్దిష్టంగా నీ అరాచకాలు దోపిడీల మీద విమర్శ చేస్తే నేను రోడ్డు విస్తరణ చేశాను, అని గొప్పలు చెప్పుకుంటున్నావే తప్ప పట్టణంలో ఐదు రోడ్ల విస్తరణ చూపిస్తే నీ తప్పులు ఒప్పులు అవుతాయని నిలదీస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికలలో నీ ఓటమి లక్ష్యంగా ఉమ్మడి అభ్యర్థి గెలుపు కు కృషి చేస్తానని, కోన రఘుపతి బాధితుల సంఘాన్ని ఏర్పాటు చేసి ఎవరెవరి అంత ఎంత వసూలు చేశావో బయటకు తీస్తానని పేర్కొన్నారు. ఇసుక అక్రమ తవ్వకాల ద్వారా సంపాదించిన సొమ్మును తిరిగి నీ బాధితులకు నువ్వే చెల్లించే విధంగా తాను కృషి చేస్తానని వివరించారు. రఘుపతి పై ప్రశ్నిస్తే తనని ఇండిపెండెంట్ గా పోటీ చేయమని అడుగుతున్నారని అందుకు తాను సిద్ధంగా ఉన్నానని,ఇండిపెండెంట్ గా పోటీ చేయడానికి రఘుపతి సిద్ధంగా ఉన్నాడా అని ప్రశ్నిస్తున్నామన్నారు. ఎటువంటి పార్టీ గుర్తులు లేకుండా ఇద్దరం పోటీ చేద్దామని ప్రజలు ఎవరని గెలిపిస్తారో చూద్దాం అన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



చుండూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: చుండూరు మండలం మోదుకూరు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు పోకల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జరిగిన జనసేన జండా మహోత్సవ మరియు పార్టీ కార్యలయం ప్రారంభోత్సవం జరిగింది.టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రివర్యులు నక్కా ఆనంద్ బాబు,జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,వేమూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త వూసా రాజేష్ లు పాల్గొన్నారు. ముందుగా చుండూరు మండలం లోని మున్నంగి వారి పాలెంలో ఉన్న “వంగవీటి మోహన రంగా “ విగ్రహం వద్ద నుండి ర్యాలీ ప్రారంభం అయిన ర్యాలీ మోదుకూరువరకు జరిగింది.అనంతరం పార్టీ కార్యాలయం ప్రారంభం, అనంతరం జండా దిమ్మె ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు,జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.